నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 11 సంచిక: 484 | శనివారం, 28 సెప్టెంబర్, 2024 | పేజీలు - 8 | వెల : 3/-









## పర్యాటక ప్రదేశాలుగా

### మూసీ పరివాహక ప్రాంతంలోని భవనాలు

# వాటి పరిరక్షణకు ముందుకురండి

### సీఎం రేవంత్ పిలుపు

హైదరాబాద్:

మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ కు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్లబావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని , త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐ కి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు. పురాతన బావులు దత్తత తీసుకున్న పారిశ్రామికవేత్తలు నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహలఖా మెట్ల బావి పునరుద్ధరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్దరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్దరించనున్నది.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం తెలంగాణ దర్శిని..

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందు కోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకువచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత మనందరి బాధ్యత

### –రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



హైదరాబాద్: స్వచ్ఛత, పరిశుభ్రత అనేది మనందరి బాధ్యత అని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్ లోని ఇందిరా నగర్ కాలనీ లో ఏర్పాటుచేసిన 'స్వచ్ఛత కి భాగీదారి' కార్యక్రమంలో గవర్నర్ గారు పాల్గొన్నారు. ముందుగా ఇందిరా నగర్ కాలనీ లో పర్యటించి కాలనీ స్థితిగతులను, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ గారు మాట్లాడుతూ... స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధ్యమవుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.

మన ఇల్లు, మన బస్తి, మన గ్రామం, మన రాష్ట్రం, మన దేశం పరిశుభ్రంగా స్వచ్ఛతతో సురక్షితంగా ఉండాలని అన్నారు. మన హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని, స్వచ్ఛ సురక్షిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు.

ప్లాస్టిక్ ను వినియోగించరాదని, పూర్తిగా నిషేధించినప్పుడే భవిష్యత్తు బాగుంటుందన్నారు. మన పని మనం చేసినప్పుడే ప్రభుత్వ మద్దతు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి స్వచ్ఛత పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. స్వయం సేవ పరిశుభ్రత సేవ ద్వారా చేయాలని, స్వచ్ఛత దేశ సేవలో ఒక భాగమన్నారు.

సమాజాభివృద్ధికి స్వచ్ఛత కార్యక్రమం అవసరమని, శుభ్రం చేయాల్సిన, శుభ్రంగా ఉంచుకోవలసిన ఆవశ్యకత అందరిదని పేర్కొన్నారు. స్వచ్ఛతపై ఒకరి నుండి ఒకరికి అవగాహన కలగాలని, అందరినీ జాగృతం చేయాలని కోరారు. ఇందిరా నగర్ కాలనీ స్వచ్ఛతతో సుందరంగా తీర్చిదిద్దితే కాలనీ ప్రజలు సురక్షితంగా ఉంటారని పేర్కొన్నారు. ఇందిరా కాలనీ ఇతర బస్తీలకు మార్గదర్శకం కావాలని, అందుకు అందరూ సహకరించాలని గవర్నర్ కోరారు.

గవర్నర్ గారి ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ... రాజ్ భవన్ కు సెక్రటేరియట్ కు చాలా దగ్గరగా ఉన్న ఈ కాలనీని స్వచ్ఛతలో అభివృద్ధి సాధించేలా గవర్నర్ గారు ఇందిరా నగర్ కాలనీ ని దత్తత చేసుకున్నారని తెలిపారు. కాలనీ స్వచ్ఛతతో పాటు కాలనీలోని ప్రతి ఇంటిని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గవర్నర్ కార్యాలయం నుండి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇందిరా నగర్ కాలనీలోని ఇంటింటికి వచ్చి ఏ సమస్యలు ఉన్నాయన్నది తెలుసుకుని, కుటుంబ స్థితిగతులపై వివరాలు సేకరించి, ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చో ఆ దిశగా, ప్రతి ఇంటిని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. రానున్న ఆరు నెలల్లో కాలనీ రూపురేఖలు మారాలని, స్వచ్ఛతకు మరో పేరుగా ఉండాలన్నారు. ఆ దిశగా కాలనీవాసులు కృషి చేయాలని కోరారు. అంతకుముందు గవర్నర్ గారు అందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. వాలంటీర్లు ఫ్లాష్ మాబ్ పర్ఫామెన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయారెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటా, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, శానిటేషన్ సిబ్బంది, కాలనీ ప్రజలు, మహిళలు, ఎన్జీవోలు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తి చేయాలి

- టెండర్ల ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలి
- భూసేకరణ అంశంలో అలసత్వం వలదు
- సాంకేతిక అనుమతుల విషయాలలో అధికారులు సమన్వయం చేసుకోవాలి
- పాలనాపరమైన అనుమతులలో వేగం పెంచాలి
- నిర్ణిత గడువు లోపు నిర్మాణాలు పూర్తి కావలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ : ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆగస్ట్ 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ కు చెందిన పంప్ హౌజ్ లను ప్రారంభించిన విషయం విదితమే. అందుకు సంబంధించిన టన్నెల్, కాలువల నిర్మాణాల పనుల పురోగతి పై శుక్రవారం రోజున జలసౌధ లో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో కలిసి నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖా సలహాదారుడు అదిత్యా దాస్ నాథ్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సి లు అనిల్ కుమార్,నాగేందర్ రావు లతో పాటు సీతారామ ప్రాజెక్ట్ సి.ఇ శ్రీనివాస రెడ్డి,ఖమ్మం జిల్లా సి.ఇ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ అంశంపై అలసత్వం చేయవద్దని సూచించారు. అందుకు పాలనా పరమైన అనుమతులలో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. టెండర్ల ప్రక్రియ ను పూర్తి చేసేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. సాంకేతికాంశలలో అధికారులు పరస్పరం సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిర్ణిత గడువు లోపు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

# ప్రజావాణికి మొత్తం 365 అర్జీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 365 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 105, విద్యుత్ శాఖ కు సంబంధించి 58, ఎస్సీ సంక్షేమ శాఖ కు సంబంధించి 42, పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 29, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 26, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 22, ఇతర శాఖలకు సంబంధించి 83 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం ప్రారంభమైన " ప్రవాసీ ప్రజావాణి " కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి లు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు.ఐక్యంగా.ఉండటమే-కొండా లక్ష్మణ్ బాపూజీకి.నిజమైన నివాళి.



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఐక్యంగా ఉండడమే కొండా లక్ష్మణ్ బాపుజి కి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కుల, సామాజిక బహిష్కరణలకు తావు లేదన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజి మహోన్నత వ్యక్తి అన్నారు. నిస్వార్థమైన సేవ అంకితభావం కల్గిన గొప్ప వ్యక్తి అన్నారు. మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సంక్షేమ పథకాల్లో బీసీల వాటా తప్పకుండా అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నాగరాజుగౌడ్, సామాజిక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకులు

**- అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.తెలంగాణ తొలి ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి .**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు. కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలను శుక్రవారం జిల్లానూతనపోలీస్కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి . కొండ లక్ష్మణ్ బాపూజీ గారి చిత్ర పటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచిన, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసినారని అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ గారికి నివాళులు అర్పించిన వారిలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్ సాయుధధల డిఎస్పీ .రంగనాయక్ ఎస్.బి.సి.ఐ.సందీప్ రెడ్డి ఆర్.ఐ శ్రీ.శైలేందర్ ఎఆర్ ఎస్.ఐలు శ్రీ.భవానీ కుమార్ మహిపాల్ గారితో పాటు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమస్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ తెలిపినారు. తెలంగాణలో సాయుధ పోరాటంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా నిజాం నిరంకుశ పాలనను ఎదిరించిన ఉద్యమ స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. తొలి తెలంగాణ ఉద్యమాన్ని తాను ముందుండి నడిపించి 1969 లో తెలంగాణను సాధించుటకు తన మంత్రి పదవిని కూడా వదులుకున్నటువంటి మహా వ్యక్తి. నిబద్ధత కలిగినటువంటి తెలంగాణ వాది. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి చేనేత పరిశ్రమల శ్రామికుల అభివృద్ధికి నిరంతరము పాటుపడి తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి అంకితం చేసినటువంటి వ్యక్తి అని తెలిపినారు మలి తెలంగాణ ఉద్యమంలో 2009 నుండి 2012 వరకు పాల్గొని తెలంగాణ రాష్ట్రము రాకపూర్వమే ప్రాణాలను అర్పించిన తెలంగాణ వాది అని తెలిపినారు నేటి యువత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించుటకు కృషి చేయాలని బంగారు తెలంగాణను సాధించుటను తమ వంతు పాత్రను నిర్వహించాలని ప్రిన్సిపల్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జోష్ణ డాక్టర్ సుమతి డాక్టర్ వాణి డాక్టర్ సదయ కుమార్ సీనియర్ అధ్యాపక బృందము కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కామరాజ్ ఇతర నాన్ టీచింగ్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## భారత పర్యాటకరంగా అభివృద్ధికి కృషి చేద్దాం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, సామాజిక శాస్త్ర విభాగాలు, కళాశాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినార. భారతదేశము పురాతన కాలం నుండి పర్యాటకపరంగా ప్రపంచానికే ఆదర్శమని, మన పూర్వీకులు పర్యాటకపరంగా వివిధ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, దేశంలో జైన, బౌద్ధ మతాల అభివృద్ధి దేశంలోని అనేక రాజవంశాలు కృషి చేయడమే కాకుండా పర్యాటకముపై ప్రత్యేక దృష్టినికే కేటాయించడం వల్ల భారతదేశము ప్రపంచాల దృష్టిని పూర్వకాలమునాడే ఆకర్షించగలిగిందని తెలిపినారు .ఆధునిక కాలంలో మానవుడు సాంకేతిక విజ్ఞానము పేరుతో వివిధ రకాల పోకడలను అనుసించడం వల్ల, దేశంలోని పురాతన ప్రదేశాలు, కట్టడాలు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని, వాటిని కాపాడి భవిష్యత్తు తరాలకు అందించవలసిన బాధ్యత నేటి యువతరానిధి అని తెలిపినారు. దేశంలో ఐక్యరాజ్య సమితి గుర్తించిన రామప్ప దేవాలయం వంటి పురాతన సంపద మన సొత్తు అని, మన రాష్ట్రంలోని చార్మినార్, గోల్కొండ, వరంగల్ లోని వేయి స్తంభాల దేవాలయము ఈ విధంగా అనేక పురాతన సంపద అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నది. కావున మనము వాటిని కాపాడటమే కాకుండా కలుషితమవుతున్న పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా మన బాధ్యత అని తెలిపినారు. పర్యావరణానికి పర్యాటక రంగానికి అవినాభావ సంబంధం ఉంది. కొందరి దృష్టిలో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే పర్యావరణానికి హాని కలుగుతుందని భావిస్తున్నారు. అయితే పర్యావరణం ఎంత అభివృద్ధి చెందితే మనం అనుకుంటే పర్యాటక రంగము అంత అభివృద్ధి చెందుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జోష్ణ, డాక్టర్ సుమతీదేవి, డాక్టర్ వాణి, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ వాణి, కళాశాల యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ సదయ్య కుమార్, ఇతర సీనియర్ అజ్ఞాపక బృందము తదితరులు పాల్గొన్నారు. అంతకు పూర్వము కళాశాల అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి జిల్లాస్థాయి పర్యాటక ర్యాలీలో పాల్గొనడం జరిగింది ఈ ర్యాలీని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు ప్రారంభించడం జరిగిందని తెలిపినారు.




## రక్తదానం మహాదానం జీవితంలో ఒక్కసారి అయినా రక్తదానం చేయండి ప్రాణ దాతలుగా మారండి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో రక్తదానం విలువను గుర్తిద్దాం. రక్తదానం చేద్దాం అభాగ్యులను ఆదుకుందాం 44 సార్లు రక్తదానం చేసిన విద్యాధికారి విజ్ఞాన శాస్త్రం ఇంత అభివృద్ధి చెందిన రక్తాన్ని ప్రయోగాల్లో తయారు చేయలేకపోయాం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వాళ్ళకి అనారోగ్యంతో సతమతం అవుతున్న వాళ్లకి మీరు చేసే ఒక చిరు సహాయం వాళ్ల జీవితాలకి నూతన వెలుగులు నింపుతుంది. మీరు చేసే రక్తదానం ప్రాణాపాయమున్న వాళ్ళ ప్రాణాలను నిలుపుతుంది సహృదయంతో ఆలోచించండి తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల మంది ప్రజలు ఉన్నారు ప్రతి సంవత్సరం ఏదో రకంగా 4 లక్షల యూనిట్ల రక్తం అవసరం అంటే కనీసం 4 లక్ష మంది ప్రజలు రక్తదానం చేస్తే తప్ప వీరికి ప్రాణహాని ఉండదు కానీ ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో 3.7 లక్షల యూనిట్లు మాత్రమే సేకరిస్తున్నారు. ఇంకా 1 లక్ష యూనిట్ల రక్తం లోటు ఉంటుంది. అలాగే భారతదేశంలో సంవత్సరానికి 5 కోట్ల యూనిట్ల రక్తం అవసరం, కానీ 2.5 కోట్ల యూనిట్ల రక్తం మాత్రమే లభిస్తుంది. ఇంకా 2.5 కోట్ల యూనిట్ల రక్తం లోటు ఉంటుంది. 18 నుండి 60 సంవత్సరాలు ఆరోగ్యంగా ఉండి మగవారికి అయితే 13 గ్రాముల హిమోగ్లోబిన్ ఆడవారికైతే 12.5 హిమగ్లోబిన్ ఉన్న యువతి యువకులు రక్తదానం చేయవచ్చు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చు ఒక వ్యక్తి జీవితంలో రక్తదానం చేయాలనుకుంటే 18 నుంచి 60 సంవత్సరాలకు 42 సంవత్సరాల పాటు రక్తదానం చేయవచ్చు ప్రతి సంవత్సరానికి 4 సార్లు చెప్పిన రక్తదానం చేసి జీవితంలో 168 సార్లు రక్తదానం చేసే అవకాశం ఉంది. ప్రమాదాలలో, అనారోగ్యం వల్ల రక్తం అవసరం కావచ్చు, రక్తహీనత గల మహిళలకు రక్తం అవసరం కావచ్చు. మన శరీరంలో 5000 మిల్లీలీటర్ల రక్తం ఉంటుంది రక్తదానంలో కేవలం 350 మిల్లీలీటర్లు రక్తపాతమే తీసుకోబడుతుంది. తిరిగి అది వారం రోజుల్లో మనకు సమకూరుతుంది ఒకవేళ మనం రక్తదానం చేయకున్న ప్రతి 120 రోజులకు రక్త కణాలు చనిపోతాయి వృధాగా పోయే రక్త కణాలను దానం చేసినట్లయితే మరో ప్రాణాన్ని రక్షించగలుగుతాము రక్తదానం గురించి అనేక అపోహలు సమాజంలో ఉన్నాయి శాస్త్రీయంగా ఆలోచించండిమీరు మీ కుటుంబ సభ్యులకుకు రక్తం అవసరమైనప్పుడు ఆ ప్రాణదాతలను గుర్తుకు తెచ్చుకోండి మీ పుట్టినరోజు సందర్భంగా లేదా మీ సంతోష క్షణాలకు జ్ఞాపకంగా రక్తం ఇతరుల ప్రాణాలను రక్తదానంతో కాపాడండి. సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్ లో బ్లడ్ బ్యాంకు ఉంది అందులో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎప్పుడైనా వచ్చి రక్తదానం చేయవచ్చు . హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నవారు జూబ్లీ హిల్స్ లోనే చిరంజీవి బ్లడ్ బ్యాంకు లో రక్తదానం చేయవచ్చు. సంగారెడ్డి లో మరో బాలాజీ ప్రైవేట్ బ్లడ్ బ్యాంకు ఉంది అందులో కూడా రక్తదానం చేయవచ్చు. లేదా మీ పుట్టిన రోజు మ్యారేజ్ రోజు రక్తదానముచెయవచ్చు. జూన్ 14 ప్రపంచ రక్తదాన దినోత్సవం, అక్టోబర్ 1 జాతీయ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటారు అప్పుడైనా రక్తదానము చెయవచ్చు.ఏమైనా వివరాలు కావలనంటే ఈ ఫోన్ నంబర్ కు సంప్రదించవచ్చు 9908571496



## శంకర్ పల్లి లో 2 కె రన్ నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కమిషనర్ శ్రీనివాస్




శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి పట్టణ కేంద్రంలో స్వచ్ఛత ఈ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా శంకర్పల్లి మున్సిపాలిటీలో నీ ఇంద్రారెడ్డి చౌరస్తా నుండి బీడీఎల్ చౌరస్తా వరకు స్వచ్ఛత ఈ సేవ పై అవగాహన కల్పించుటకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్, కోఆప్షన్స్ సభ్యులు, మరియు మున్సిపల్ మేనేజర్, శానిటైజర్ ఇన్స్పెక్టర్లు, విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాన.పర్యాటక.కేంద్రం గా తయారు చేయాలి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు. స్థానిక మెదక్ కలెక్టర్కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ను పర్యటక కేంద్రం గాతీర్చిదిద్దాలన్నారు. మెదక్ జిల్లా లో ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయన్నారు. పర్యాటక ప్రాముఖ్యత, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక విలువల గురించి అంతర్జాతీయంగా ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఈ టూరిజం డేనునిర్వహిస్తారాన్నారు.నేడు ప్రపంచవ్యాప్తంగా పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తోంది. ఎన్నో అందమైన ప్రదేశాలు, చారిత్రాత్మక నిర్మాణాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ప్రజలను ఆకర్షించేందుకు కొన్ని టూరిజం ఆర్గనైజేషన్స్ వివిధ రకాల పోటీలను కూడా నిర్వహిస్తున్నాయి. అందువల్లే అభివృద్ధి చెందుతున్న దేశాలకు టూరిజం ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతోందన్నారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధాన%శీ% చేశారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని కలెక్టర్ ,అదికారులు తిలకించారు.ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్లను సర్టిఫికెట్ మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జెడ్పిసి ఎల్లయ్య జిల్లా అటవీ అధికారి జో జో తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాబు బుజ్జి 109వ జయంతిని జిల్లా అధికారులు ఘనంగా నిర్వహించారు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ంగారెడ్డి జిల్లా సదాశివపేట హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రాంగణంలో గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ వ ల్లూరి క్రాంతి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ చైర్మన్, నిర్మల జగ్గారెడ్డి డీరవో తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ పద్మశాలి జిల్లా సంఘం అధ్యక్షులు మరియు కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలోనీ మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క సమావేశానికి విచ్చేసిన ముఖ్య అతిథులు కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజల గావించినారు, ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ప్రసంగిస్తూ స్వాతంత్రోద్యమంలో నిరంకుశ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన వ్యక్తిని తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృనా పాయంగా వదిలేసిన నిబద్ధత గల వ్యక్తి అని నిజాం నవాబును బాంబుతో అంతమొందించడానికి పథకం చేసిన వ్యక్తిని, అదేవిధంగా క్విట్ ఇండియా ఉద్యమంలో అబిడ్స్ పోస్ట్ ఆఫీస్ పై మరియు బ్రిటిష్ రెసిడెన్సి పై జాతీయ జెండా ఎగరేసిన ధైర్యవంతుడు మరియు ఖద్దర్ వస్త్రాల అమ్మకానికి, చేనేత సహకారానికి కృషి చేసిన తెలంగాణ వ్యక్తి అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్ పద్మశాలి సంఘం సభ్యులు వివిధ కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



## కలెక్టర్ ఆడిటోరియంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయియువజన ఉత్సవాలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట మరియు సైన్స్ మేళా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పరిశ్రమల రాష్ట్ర శాఖ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజవలానా గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించే యువజన కార్యక్రమానికి ఈ యొక్క జిల్లా స్థాయి వేదిక ఉపయోగపడుతుందని తమ యొక్క ప్రతిభాపాటవాలను ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అదే విధంగా యువతీ యువకులు అసాంఘిక కార్యక్రమాలలో పాలు పంచుకోకుండా దూరంగా ఉండి సన్మాన మార్గంలో వివేకానంద చూపిన దారిలో ప్రయాణిస్తూ మీ యొక్క ఉన్నతతో పాటు తల్లిదండ్రులు ఆశయాలు కూడా కొనసాగించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఈ యొక్క కార్యక్రమం సందర్భంగా వివిధ కళాకారుల చేత నృత్య ప్రదర్శన మరియు డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి ఖాసీం బేగ్, క్రీడల అధికారి జావిద్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినిలు వివిధ యువజన సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట కలెక్టర్ వల్లూరి క్రాంతి జెండాను ఊపి ర్యాలీనీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోజిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వైద్యనాథ్ తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర సమితి అధ్యక్షుడు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ మహిళా కళాశాల ప్రిన్సిపాల్లు పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# కర్ణాటకలో సీబీఐకినో ఎంట్రీ

మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చుట్టూ ఉచ్చుబిగుస్తోంది. ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన ఈ కేసులో సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటక భూభాగంలో సీబీఐ దర్యాప్తునకు సాధారణ సమ్మతిని సీఎం సిద్ధ రామయ్య ప్రభుత్వం ఉపసంహరించుకుంది. పక్షపాతంగా వ్యవహరిస్తున్న సీబీఐకి అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. రాష్ట్రంలో సీబీఐ విచారణకు బహిరంగ సమ్మతిని ఉపసంహరించుకుంటున్నామని, ఈ దర్యాప్తు సంస్థను దుర్వినియోగం చేస్తుండడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు హెచ్‌కే పాటిల్ పేర్కొన్నారు. వారు (కేంద్ర ప్రభుత్వ పెద్ద) పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. 'ముడా' కారణంగా ఈ నిర్ణయం తీసుకోలేదని పాటిల్ చెప్పారు.

" మేము సీబీఐకి సూచించిన కేసుల్లో ఛార్జిషీట్లు దాఖలు చేయలేదు. చాలా కేసులను పెండింగ్‌లో ఉంచారు. మేము పంపిన కేసులను దర్యాప్తు చేసేందుకు నిరాకరించారు. అలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. తప్పుడు మార్గంలో వెళ్లకుండా సీబీఐ నియంత్రించే చర్య ఇది" అని పాటిల్ పేర్కొన్నారు. కాగా సీబీఐకి బహిరంగ సమ్మతిని రద్దు చేసిన రాష్ట్రాల జాబితాలో తాజాగా కర్ణాటక చేరింది. అంతకంటే ముందు పశ్చిమ బెంగాల్, డీఎంకే అధికారంలో ఉన్న తమిళనాడు, వామపక్షాల పార్టీల పాలనలో ఉన్న కేరళ కూడా తమ రాష్ట్రాల్లో సీబీఐ దర్యాప్తునకు బహిరంగ అనుమతిని రద్దు చేశాయి. దీంతో రాష్ట్ర పరిధిలో సీబీఐ ఏదైనా కేసుపై దర్యాప్తు జరపాలంటే రాష్ట్ర ప్రభుత్వాల లిఖితపూర్వక అనుమతిని పొందాల్సి ఉంటుంది.




**ముడా కేసుకు సంబంధం లేదన్న కాంగ్రెస్**

ముడా (మైసూరు నగరాభివృద్ధి సంస్థ) స్కాం నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్ణాటకలో కేసులు విచారించేందుకు సీబీఐకి సిద్ధరామయ్య ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. ముడా కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సీబీఐకి కాంగ్రెస్ సర్కారు డోర్లు మూసేయడం చర్చనీయాంశంగా మారింది. తమ పార్టీ నాయకులను బీజేపీ లక్ష్యంగా చేసుకుందని న్యాయ శాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ అన్నారు. సీఎం సిద్ధరామయ్య ఎదుర్కొంటున్న ముడా కుంభకోణం ఆరోపణలకు, సీబీఐని రాష్ట్రంలోకి రాకుండా నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర విచారణ సంస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. పక్షపాతంతో వ్యవహరిస్తున్నందు వల్లే తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము సీబీఐకి సూచించిన పలు కేసులలో ఛార్జిషీట్ దాఖలు చేయలేదని, చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

## ఘోర విషాదం



**పాట్నా:** పండుగ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో విషాదం నెలకొన్నది. నదులు, చెరువుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తూ పిల్లలు, మహిళలు గల్లంతయ్యారు. 37 మంది పిల్లలు, ఏడుగురు మహిళలతో సహా 46 మంది నీటిలో మునిగి మరణించారు. బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. 'జీవితపుత్రిక' పండుగ సందర్భంగా తమ పిల్లల క్షేమం కోసం తల్లులు ఉపవాసం ఉంటారు. పిల్లలతో కలిసి పవిత్ర స్నానాలు చేస్తారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని 15 జిల్లాల పరిధిలోని నదులు, చెరువుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తూ సుమారు 46 మంది గల్లంతయ్యారు. ఇప్పటి వరకు 43 మంది మృతదేహాలను వెలికితీశారు. కాగా, బీహార్‌లోని తూర్పు, పశ్చిమ చంపారన్, నలంద, ఔరంగాబాద్, కైమూర్, బక్సర్, సివాన్, రోహ్తాస్, సరన్, పాట్నా, వైశాలి, ముజఫర్‌పూర్, సమస్తిపూర్, గోపాల్‌గంజ్, అర్వాల్ జిల్లాల్లో మహిళలు, పిల్లలు మునిగిపోయిన సంఘటనలు నమోదైనట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం గురువారం వెల్లడించింది. 37 మంది పిల్లలు, ఏడుగురు మహిళలతో సహా 46 మంది నీటిలో మునిగి మరణించినట్లు తెలిపింది.

మరోవైపు సీఎం నితీశ్ కుమార్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది కుటుంబ సభ్యులకు ఇప్పటికే పరిహారం అందజేసినట్లు పేర్కొన్నారు.

## ఆన్ లైన్ గేమ్ యాప్స్ ద్వారా భారీగా నగదు మళ్లింపు



ఆన్ లైన్ లోన్ యాప్సే కాదు.. గేమింగ్ యాప్స్ ద్వారా డ్రాగన్ చైనా పెద్ద కుట్ర పన్నింది. భారత దేశం నుంచి రూ.400 కోట్ల నగదును గేమింగ్ యాప్‌తో స్వాధీనం చేసుకుంది. చైనా బండారాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బయటపెట్టింది. రూ.400 కోట్లలో రూ.25 కోట్లను రికవరీ చేసింది.

**నలుగురి అరెస్ట్**

గేమింగ్ యాప్‌కు సంబంధించి నలుగురు భారతీయులను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. చైనా మూలాలు ఉన్న పౌరులు భారతదేశం నుంచి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించారని అధికారులు గుర్తించారు. ముగ్గురు చైనా పౌరులకు చెందిన క్రిప్టో ఖాతాలను స్వాధీనం చేసుకుంది. గేమింగ్ యాప్ ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలహీనం చేసేందుకు కుట్ర పన్నిందని అధికారులు వివరించారు.

**దాడులతో వెలుగులోకి..**

గేమింగ్ యాప్‌నకు వ్యతిరేకంగా దేశంలో పలు ప్రాంతాల్లో ఈడీ దాడులు చేసింది. ఆ సమయంలో కొందరు భారతీయులను అదుపులోకి తీస్కుంది. ఫీవిన్ యాప్ ఆధారిత ఆన్ లైన్ బెట్టింగ్, గేమర్ల నుంచి సేకరించిన డబ్బును కొందరి బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. అందుకు ప్రతీగా యాప్ యజమానులు రీఛార్జ్ చేయడానికి కమీషన్ ఇచ్చేవారు. ఒడిశా రూర్కెలాకు చెందిన అరుణ్ సాహు, అలోక్ సాహు రీఛార్జీ చేసే వ్యక్తులుగా పనిచేశారని ఈడీ అధికారులు వెల్లడించారు.

**క్రిప్టో కరెన్సీగా మార్పు..**

ఫీవిన్ యాప్ ద్వారా బ్యాంక్ ఖాతాల్లో వచ్చిన డబ్బు క్రిప్టో కరెన్సీగా మార్చారు. ఫీవిన్ యాప్ నుంచి సంపాదించిన క్రిప్టో కరెన్సీని చైనీస్ వ్యక్తుల వాలెట్లలో విదేశీ క్రిప్టో ఎక్స్ఛేంజ్‌లో జమ చేశారని ఈడీ అధికారులు వివరించారు.

## పార్క్ చేసిన కారులో.. శవమై కనిపించిన ఐదుగురు కుటుంబ సభ్యులు



**చెన్నై:** ఒక కుటుంబానికి చెందిన ఐదుగురు పార్క్ చేసిన కారులో శవమై కనిపించారు. రెండు రోజులుగా రోడ్డు పక్కగా కారు నిలిచి ఉండటాన్ని స్థానికులు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఐదుగురు కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. తమిళనాడులోని పుదుక్కొట్టై జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పుదుకొట్టై-మధురై హైవేలోని నామనసముద్రంలో సెప్టెంబర్ 24 నుంచి ఒక కారు నిలిచి ఉంది. బుధవారం ఉదయం గమనించిన స్థానికులు ఆ కారు పట్ల అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడకు చేరుకున్నారు. కారును పరిశీలించగా ఒక కుటుంబానికి చెందిన ఐదుగురు సీట్లలో మరణించి ఉన్నారు. కాగా, సేలంలో నివసించే 50 వేళ్ల వ్యాపారవేత్త మణికందన్, భార్య నిత్య, తల్లి సరోజ, పిల్లలైన 17 ఏళ్ల కుమారుడు, 15 ఏళ్ల కుమార్తెగా మృతులను గుర్తించారు. వారు విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక సూసైడ్ నోట్‌ను కూడా ఆ కారులో గుర్తించారు. మరోవైపు మెటల్ వ్యాపారం చేసే మణికందన్ అప్పుల్లో కూరుకుపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. వడ్డీ వ్యాపారుల నుంచి ఒత్తిడి నేపథ్యంలో ఆ కుటుంబం కారులో ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని అనుమానిస్తున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మొహాలీ ఆస్పత్రిలో చేరిన పంజాబ్ సీఎం భగవంత్ మాన్



**చండీఘడ్:** పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను మొహాలీలోని ఫోర్టిస్ ఆస్పత్రిలో చేర్పించారు. బుధవారం అర్థరాత్రి ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించినట్లు సమాచారం. మూడు సార్లు ఆయన స్పృహ కోల్పోయిన నీరసించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయనకు మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంతకీ ఆయన ఎటువంటి అనారోగ్యంతో బాదపడుతున్నారో ఇంకా స్పష్టంగా తెలియదు. ప్రస్తుతం సీఎం ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు. ఫోర్టస్ ఆస్పత్రి మాత్రం సీఎం ఆరోగ్య పరిస్థితిపై ఇంకా ప్రకటన చేయలేదు. కొన్ని రోజుల క్రితం లో బీపీ ఉన్నట్లు సీఎం మాన్ ఫిర్యాదు చేశారు. ఆయన హుటాహుటిన ఢిల్లీ నుంచి మొహాలీకి చేరుకున్నారు.

## అన్నా సెబాస్టియన్ తల్లిదండ్రులను పరామర్శించిన ఎంపీ శశిథరూర్



**న్యూఢిల్లీ :** తీవ్ర పని ఒత్తిడితో పుణేలోని యర్నెస్ట్ అండ్ యంగ్‌లో చార్టెడ్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న 26 ఏళ్ల అన్నా సెబాస్టియన్ మృతి చెందిన నేపథ్యంలో ఆమె కుటుం బాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ పరామర్శించారు. పని ప్రాంతంలో జవాబుదారీతనం, కొత్త చట్టాలు, నిబంధనల గురించి వారితో చర్చించినట్లు తెలిపారు. అలాగే తక్కువ సిబ్బంది ఉన్న సంస్థలు, మధ్య స్థాయి నిర్వాహకులకు మెరుగైన శిక్షణ ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. వారిని కలిసిన ఫొటోలను ఈ సందర్భంగా ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ చేశారు. పుణేలోని యర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థలో కేరళకు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ సెబాస్టియన్ విధులు నిర్వహిస్తుంది. ఆమె సంస్థలో చేరిన నాలుగు నేలల కాలంలో ఒక్క రోజు కూడా ఆమెకు సెలవు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో అధిక పని ఒత్తిడి కారణంగా హార్ట్ అటాక్‌తో అన్నా సెబాస్టియన్ మరణించింది. ఇదే విషయాన్ని యర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థ ఇండియా చైర్మన్ రాజీవ్ మిమాణికి మృతురాలు తల్లి అన్నా అగస్టీన్ లేఖ ద్వారా తెలియజేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో ఎంపీ శశిథరూర్ స్పందించారు. అనంతరం అన్నా సెబాస్టియన్ తండ్రి సెబీ జోసెఫ్‌తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా అన్నా సెబాస్టియన్ మృతిపై ఎంపీ శశిథరూర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ శశిథరూర్‌కు సెబీ జోసఫ్ పలు కీలక సూచనలు చేశారు. ఆ సూచనలు ఏమంటే.. అన్ని పని ప్రదేశాల్లో పని గంటలకు ఓ నిర్ణీత క్యాలెండర్ విధానం ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో అన్ని పని ప్రదేశాల్లో రోజుకు 8 గంటలు పని చేసేలా ఓ నియమం తప్పకుండా ఉండాలని చెప్పారు. అలా వారానికి ఐదు రోజులు మాత్రమే పని దినాలు ఉండాలన్నారని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో మానవ హక్కుల సంస్థల జోక్యం తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే అంశాలన్నీ పార్లమెంట్ సమావేశాల ఆరంభంలోనే తాను చర్చిస్తానని ఈ సందర్భంగా సెబీ జోసఫ్‌కు శశిథరూర్ హామీ ఇచ్చిన విషయం విధితమే.

## ఆత్మహత్య చేసుకున్న మహాలక్ష్మి నిందితుడు

**బెంగళూరు :** బెంగళూరు వయాలీ కావల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో దారుణ హత్యకు గురైన నేపాలీ మహిళ మహాలక్ష్మి కేసులో నిందితుడుగా అనుమానిస్తున్న వ్యక్తి ఆత్మహత్యకి పాల్పడ్డట్లు తెలుస్తోంది. ఈ కేసులో మూడో వ్యక్తి కోసం గాలిస్తున్న పోలీసులకు నిందితుడు ఒడిషాలో చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్లు సమాచారం అందింది. బెంగళూరులోని ఓ అపార్ట్‌మెంట్‌లో దారుణ హత్యకు గురైన మహాలక్ష్మి కేసులో ప్రధాన నిందితుడుగా పోలీసులు అనుమానిస్తున్న వ్యక్తి పేరు ముక్తి రంజన్ రాయ్. ఇతడి కోసం వెస్ట్ బెంగాల్, ఒడిశా సహా ఈశాన్య రాష్ట్రాల్లో గత కొద్ది రోజులుగా పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలో అతడు ఒడిశాలోని భద్రక్ జిల్లాలో ఓ చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. నేపాలీ వివాహిత మహాలక్ష్మితో సన్నిహితంగా ఉన్న వారిలో ఇతడ్నే మొదటి నుంచి పోలీసులు నిందితుడిగా అనుమానిస్తున్నారు. ముక్తి రంజన్ సడోమా సూకిస్టిక్ అనే వ్యాధితో రగిలి పోయేవాడని పోలీసుల విచారణలో తేలింది. 2019లో మహాలక్ష్మి భర్త హేమంత్ దాస్‌తో కలిసి బతుకుదెరువు కోసం బెంగళూరు వచ్చింది. హేమంత్‌దాస్ ఓ సెల్‌ఫోన్ షాప్‌లో పనికి కుదరగా, మహాలక్ష్మి ఓ మాల్‌లో పనిచేస్తూ ఉండేది. వీరికి ఒక బిడ్డ కూడా పుట్టింది. 2023 వరకు కలిసి ఉన్న వీళ్లు, మహాలక్ష్మి ఉత్తరాఖండ్‌కు చెందిన హెయిర్ డ్రస్సెర్ అష్రాఫ్‌తో సన్నిహితంగా మెలగడంతో హేమంత్ దూరం అయ్యాడు. బిడ్డను ఆర్నెళ్ల క్రితం భర్త దగ్గరే వదిలి మహాలక్ష్మి ఒంటరిగా ఉంటోంది. కొద్ది రోజుల క్రితం మహాలక్ష్మి నివసించే నేలమంగల్ ఫ్లాట్ గదిలో నుంచి దుర్వాసన వస్తుండడంతో పోలీసులు వచ్చి గది తలుపులు తెరవగా హత్యోదంతం వెలుగు చూసింది. ప్రధాన నిందితుడు ముక్తిరంజన్ రాయ్ మహాలక్ష్మిని చంపిన తర్వాత ఆమెను 40 భాగాలుగా నరికి ఫ్రిడ్జ్‌లో ఉంచి పారిపోయాడు. మహాలక్ష్మిని హత్యచేసింది తానేనని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. పోలీసులు సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతని డైరీలో డెత్ నోట్ రాసి ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 3న మహాలక్ష్మి ఇంటికి వెళ్లి, ఆమెను హత్య చేసినట్లు నిందితుడు తన డైరీలో రాశాడు. అందులో ఏముందంటే..'ఆమె ప్రవర్తనతో నేను చాలా విసిగిపోయాను. ఇదే విషయమై ఆమెతో గొడవపడగా, మహాలక్ష్మి నాపై దాడి చేసింది. దీంతో కోపోద్రిక్తుడైన నేను క్షణికావేశంలో ఆమెను హత్య చేశాను. ఆమెను చంపిన తర్వాత, నేను ఆమె శరీరాన్ని 59 ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో ఉంచాను. ఆమె ప్రవర్తనతో విసిగిపోయే ఈ పని చేశాను' అని డైరీలో పేర్కొన్నాడు. హంతకుడు ముక్తిరంజన్ రాయ్ నివాసంలో సూసైడ్ నోటు దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఒడిశాలోని భద్రక్ జిల్లాలోని ఓ గ్రామంలో చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. ముక్తిరంజన్ బుధవారం పాండి గ్రామానికి వచ్చి తన ఇంట్లో కొంత సమయం ఉండి, ఆ తర్వాత ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి బయలుదేరిన అతడు గ్రామంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి సంచలనం సృష్టించిన ఈ హత్య ఘటన తర్వాత ముక్తిరంజన్ అదృశ్యమయ్యాడు. అతడి కోసం కర్ణాటక పోలీసులు నాలుగు బృందాలను ఒడిశాకు పంపారు. అయితే అతడు సెప్టెంబర్ 1 నుంచే మాల్‌కు రావడం మానేశాడు. మహాలక్ష్మి కూడా సెప్టెంబర్ 1 తర్వాత అదృశ్యమైంది. దీంతో ఆమెను సెప్టెంబర్ 2 లేదా సెప్టెంబర్ 3న మహాలక్ష్మిని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండు రోజులుగా మహాలక్ష్మి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో ఇరుగుపొరుగు గమనించి బంధువులకు సమాచారం ఇవ్వడంతో గత శనివారం ఈ హతోదంతం వెలుగులోకి వచ్చింది. మహాలక్ష్మి తల్లి, సోదరి శనివారం ఆమె ఇంటికి వచ్చి చూడగా భయానక దృశ్యం వారికి కనిపించింది. మహాలక్ష్మిని హత్య చేసి, ఆమె మృతదేహాన్ని ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో ఉంచినట్లు పోలీసులు తెలిపారు.

## పట్టాలపైకి కొత్త డబుల్ డెక్కర్ రైళ్లు!




భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు ప్రయాణికులకు సౌర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే పలు కొత్త రైళ్లను ప్రవేశపెట్టింది. తాజాగా డబుల్ డెక్కర్ రైళ్లలోనే భారీగా మార్పులు తీసుకురాబోతున్నది. త్వరలోనే ఈ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం డబుల్ డెక్కర్ రైళ్లలో కేవలం ప్రయాణికులు మాత్రమే వెళ్లేందుకు అవకాశం ఉన్నది. ఇకపై ప్రయాణికులు వస్తువులతో సహా ప్రయాణించేందుకు వీలు కల్పిస్తున్నది. ఈ రైళ్లను టూ ఇన్ వన్ రైళ్లుగా పిలుస్తుంటారు. వాస్తవానికి, భారత్‌లో డబుల్ డెక్కర్ రైళ్లు నడుస్తున్నా.. వీటి సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. వీటిలో ప్రస్తుతం ప్రయాణికులు మాత్రమే ప్రయాణిస్తున్నారు. సరుకు రవాణాకు అవకాశం లేదు. అయితే, వీటిని రైల్వే అప్‌డేట్ చేస్తున్నది. ప్రస్తుతం రెండు రైళ్లను తయారు చేయిస్తున్నది. ఈ రైళ్లలో 20 కోచ్‌లు ఉంటాయి. ఈ కొత్త డబుల్ డెక్కర్ రైల్‌ని కపుర్తలాలోని కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు. బెల్లీ ఫ్రైట్ కాన్సెప్ట్‌తో నడిచే ఈ రైళ్ల కోచ్‌ల ట్రయల్‌ని త్వరలో పూర్తి చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రైలు ఎగువ కోచ్‌లో 46 ప్రయాణికులు కూర్చునేలా సీటింగ్ ఏర్పాటు చేస్తారు. దిగువ కోచ్ భాగంలో ఆరు టన్నుల వరకు వస్తువులను రవాణా చేసేలా ఏర్పాట్లు చేస్తారు. అయితే, మూడు రైళ్ల డిజైన్లను రైల్వేబోర్డుకి దృష్టికి తీసుకెళ్లగా.. ఇందులో ఓ డిజైన్ ఆమోదం పొందింది. ఒక్కో కోచ్ తయారీకి రూ.2.70కోట్ల నుంచి రూ.3కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. రైల్ కోచ్ ఫ్యాక్టరీలో మొదటి కార్గో లైనర్ రైలుని నిర్మిస్తున్నారు. ఈ డిజైన్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ రైలు పూర్తిగా ఎయిర్ కండిషన్ ఉంటుందని.. అన్ని రకాల వస్తువులను రవాణా చేసేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రయాణికులతో పాటు సరుకు రవాణా చేసేలా రైళ్లు ఉండాలని రైల్వే భావించింది. ప్రస్తుతం కాన్సెప్ట్ రైళ్లు అందుబాటులో లేవు. త్వరలోనే ఈ తరహా రైళ్లను భారతీయ రైల్వేశాఖ ప్రవేశపెట్టబోతున్నది.

# పెరుగుతున్న క్రెడిట్ కార్డు డిఫాల్టర్లు




ఇటీవల క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇదే క్రమంలో బకాయిలు చెల్లించలేక క్రమంగా డిఫాల్టర్లు పెరిగిపోతున్నారు. ఇది రుణగ్రహీతల బలహీన ఆర్థిక పరిస్థితులకు అద్దం పడుతోంది. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ డాటా ప్రకారం.. 2023 మార్చి ముగింపు నాటికి 1.6 శాతంగా ఉన్న డిఫాల్టర్లు.. 2024 జూన్ నాటికి 1.8 శాతానికి పెరిగారు. మరోవైపు బకాయిల విలవ భారీగా పెరిగిపోతోంది. 2024 మార్చి ముగింపు నాటికి క్రెడిట్ కార్డు బకాయిలు ఏకంగా రూ.2.6 లక్షల కోట్లకు ఎగిశాయి. ఇంతక్రితం ఏడాది మార్చి నాటికి ఈ విలువ రూ.2 లక్షల కోట్లుగా నమోదయ్యింది. కరోనాకు ముందు 2019 మార్చి నాటికి బకాయిలు రూ.87,686 కోట్లుగా ఉన్నాయి. గడిచిన ఐదేళ్లలో ప్రతీ ఏడాది సగటున 24 శాతం చొప్పున పెరుగుతూ రావడం ఆందోళనకర అంశం."యువ మిలీనియల్స్ క్రెడిట్ కార్డు మొత్తం పరిమితిని ఉపయోగిస్తున్నారు. అనంతరం నేరుగా డిఫాల్ట్ చేస్తున్నారు. రుణాన్ని కూడా తిప్పికొట్టకుండా డిపాల్టర్లుగా మారుతున్నారు." మాక్వారీ పరిశోధన విశ్లేషకుడు సురేష్ గణపతి పేర్కొన్నారు. క్రెడిట్ కార్డులలో నికర నష్టాలు 5-6 శాతానికి దగ్గరగా ఉన్నాయన్నారు. గడిచిన త్రైమాసికంలో ఎస్‌బిఐ కార్డు 7.5 శాతం నికర క్రెడిట్ లాన్ (ఎన్‌సిఎల్)ను చవిచూసిందన్నారు. "రుణగ్రహీత వాయిదాలలో తిరిగి చెల్లిస్తారనే ఆలోచనతో తొలుత పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేయడంతో డిఫాల్ట్ ప్రారంభమవుతుంది. కానీ ఈ బాకీపై కొన్ని సార్లు సంవత్సరానికి 48 శాతం వరకు వడ్డీనీ చెల్లించాల్సి వస్తుంది. కనీస మొత్తాన్ని చెల్లించే వరకు రుణగ్రహీత పరిస్థితి దిగజారుతుంది. ఆ తర్వాత డిఫాల్ట్ అవుతున్నారు." అని డెట్ రిలీఫ్ వేదిక ఫ్రీడ్ సిఇఒ రితేష్ శ్రీవాస్తవా పేర్కొన్నారు.

# ఐటీకి మంచి రోజులు!..
# ఆదాయ అంచనాలు పెంచిన యాక్సెంచర్




కొత్త ప్రాజెక్టులు నెమ్మదించడంతో, లాభాదాయాలు తగ్గి, ఉద్యోగుల సంఖ్యలో కోత విధిస్తున్న ఐటీ సంస్థలకు మంచి రోజులు వస్తున్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి. అమెరికాలో వడ్డీరేట్లు తగ్గించడంతో, వాణిజ్య సంస్థలు ఐటీ కోసం వెచ్చించే మొత్తాలను పెంచుతాయన్న అంచనాలు వాస్తవరూపం దాల్చనున్నాయి. అంతర్జాతీయ ఐటీ సేవల అతిపెద్ద సంస్థ యాక్సెంచర్ 2025 ఆర్థిక సంవత్సరానికి తన ఆదాయ వృద్ధి అంచనాను 3-6 శాతంగా ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. 2024 ఆర్థిక సంవత్సరానికి సంస్థ ఆదాయ వృద్ధి అంచనా 1.5-2.5 శాతంగా ప్రకటించగా, 1% వృద్ధినే సాధించింది. నాస్‌డాక్‌లో నమోదైన ఈ సంస్థ సెప్టెంబరు-ఆగస్టును ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తోంది. నాస్‌డాక్ నమోదిత సంస్థ అయిన కాగ్నిజెంట్ టెక్నాలజీస్ కూడా ఏప్రిల్-జూన్‌కు పరిశ్రమ అంచనాలను మించి ఆదాయాన్ని ప్రకటించడం గమనార్హం. 2024 చివరి త్రైమాసికంలో యాక్సెంచర్ ఆదాయ అంచనా 16.38 బి.డా. కాగా, 16.41 బి.డా. ఆదాయాన్ని ఆర్జించింది. 2025 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి 16.85-17.45 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని యాక్సెంచర్ అంచనా వేసింది. ఇతర సంస్థల స్వాధీనతకు 3 బిలియన్ డాలర్లు వెచ్చిస్తామని తెలిపింది. 2024 ఆర్థిక సంవత్సరంలో వెచ్చించిన మొత్తం కంటే ఇది సగం కంటే తక్కువ. 4 బిలియన్ డాలర్లతో షేర్ బైబ్యాక్ పథకాన్ని యాక్సెంచర్ ప్రకటించింది.
ఏఐ నుంచి 1 బి.డా. ప్రాజెక్టులు: 2024లో 81.2 బి.డా. ప్రాజెక్టులను సంస్థ సాధించింది. జెనరేటివ్ ఏఐ (కృత్రిమమేధ) ఆధారిత కొత్త ప్రాజెక్టులే 1 బిలియన్ డాలర్ల విలువైనవి లభించాయని తెలిపింది. ఇప్పటివరకు చూస్తే మన దేశంలో టీసీఎస్ మాత్రమే ఏఐ ప్రాజెక్టులపై ఆదాయాన్ని ఆర్జించినట్లు తెలిపింది.
దేశీయ ఐటీ కంపెనీల ఫలితాలు ఇదే బాటలో: యాక్సెంచర్ ఫలితాలు దేశీయ ఐటీ రంగ పరిస్థితికి సంకేతాలుగా పరిగణిస్తుంటారు. దేశీయ ఐటీ కంపెనీల ఫలితాలు బాగుంటాయనే అంచనాలు పెరుగుతున్నాయి. అక్టోబరు 10న టీసీఎస్ ఫలితాలతో జులై-సెప్టెంబరు ఆర్థిక ఫలితాల సీజన్ ప్రారంభం కానుంది.

# ఒక్కసారిగా పెరిగిన వేదాంత షేర్లు..




అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంత కంపెనీ వేదాంత 2025 ఆర్థిక సంవత్సరానికి నాలుగో మధ్యంతర డివిడెండ్ ను పరిశీలిస్తుందని అక్టోబర్ 8, మంగళవారం ప్రకటించిన నేపథ్యంలో వేదాంత లిమిటెడ్ షేర్లు గురువారం (సెప్టెంబర్ 26) ఒక్కసారిగా పెరిగాయి. డివిడెండ్ ప్రకటిస్తే ఈక్విటీ వాటాదారుల అర్హతను నిర్ణయించేందుకు వేదాంత అక్టోబర్ 16-బుధవారం రికార్డు తేదీని నిర్ణయించింది. వేదాంత 2025 ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో షేరుకు రూ. 20 చొప్పున మూడో మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. అంతకు ముందు ఒక్కో షేరుకు రూ. 4, రూ. 11 మధ్యంతర డివిడెంట్లు ఉండేది. దీంతో వేదాంత గతంలో 2025 ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో షేరుకు రూ. 35 విలువైన డివిడెండ్లను ప్రకటించింది. జూన్ 30 నాటికి వేదాంతలో ప్రమోటర్లకు 56.38 శాతం వాటా ఉంది. ప్రమోటర్ వేదాంత రిసోర్సెస్ ఆదాయం ఎక్కువగా వేదాంత నుంచి డివిడెండ్లు, బ్రాండ్ ఫీజును కలిగి ఉంది. వీటిని అసలు, వడ్డీ సేవలకు ఉపయోగిస్తారు. రాబోయే ఆర్థిక సంవత్సరాల్లో వీఆర్‌ఎల్ చెల్లింపులు గణనీయంగా కొనసాగుతాయని 'ఇక్రా' తాజాగా ఒక నోట్ లో పేర్కొంది. వేదాంతలో వాటా విక్రయం, వేదాంత అధిక డివిడెండ్ అవుట్ ఫ్లో నుంచి సేకరించిన నిధుల ద్వారా ప్రస్తుత సంవత్సరం తిరిగి చెల్లింపు బాధ్యతలను పరిష్కరించినప్పటికీ, 2026 ఆర్థిక సంవత్సరంలో తిరిగి చెల్లించడం 800 మిలియన్ డాలర్లుగా ఉంది. వేదాంత మద్దతు తర్వాత నగదు ప్రవాహ లోటుకు రీఫైనాన్సింగ్ అవసరం. దీని ద్వారా వీఆర్‌ఎల్ రీఫైనాన్సింగ్ రిస్క్ లకు గురవుతుంది. ఏదేమైనా, 2022 ఆర్థిక సంవత్సరంలో 9.1 బిలియన్ డాలర్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 4.6 బిలియన్ డాలర్లకు అంచనా వేయబడిన వీఆర్‌ఎల్ దీర్ఘకాలిక రుణాన్ని తగ్గించేందుకు గ్రూప్ చర్యలు తీసుకుంది. ఇది మధ్యకాలికంగా మరింత తగ్గుతుందని ఇక్రా భావిస్తోంది. అంతేకాకుండా, 'అధిక వ్యయ బాండ్లను రీఫైనాన్స్ చేసేందుకు ఇటీవల చేసిన ప్రయత్నాలు రీఫైనాన్సింగ్ ప్రమాదాన్ని కొంత వరకు తగ్గిస్తాయి' అని రేటింగ్ ఏజెన్సీ తెలిపింది. వేదాంత 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 10,959 కోట్లు లేదా ప్రతి షేరుకు రూ. 29.50 డివిడెండ్ ప్రకటించింది. డివిడెండ్ ఈల్డ్ 10.86 శాతంగా ఉంది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఒక్కో షేరుకు రూ. 101.50 డివిడెండ్ ప్రకటించింది. 2022 ఆర్థిక సంవత్సరంలో వేదాంత రూ. 16,689 కోట్లను డివిడెండ్ రూపంలో షేర్ హోల్డర్లతో పంచుకుంది. 2021 ఆర్థిక సంవత్సరంలో వేదాంత మొత్తం డివిడెండ్ రూ. 3,519 కోట్లు లేదా ఒక్కో షేరుకు రూ. 9.50 డివిడెండ్ ప్రకటించింది.

# పండుగ సీజన్.. 78 వేలకు బంగారం



బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు ఎన్నడు లేని గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో దేశీయంగా వరుసగా రెండోరోజూ రూ.78 వేల మార్క్‌ను అధిగమించాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం పుత్తడి ధర రూ.400 ఎగబాకి రూ.78,250 పలికింది. పండుగ సీజన్ కూడా తొడవడంతోపాటు గ్లోబల్ మార్కెట్లో ధరలు పుంజుకోవడం వల్లనే ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. బుధవారం గోల్డ్ ధర రూ.77,850 పలికింది. బంగారంతోపాటు వెండి ధరలు మరింత అధికమయ్యాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి మద్దతు లభించడంతో కిలో వెండి రూ.1,000 అధికమై రూ. 94 వేలకు చేరుకున్నది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.77,020 వద్ద కొనసాగుతుండగా, 22 క్యారెట్ ధర రూ.70,600 వద్ద ఉన్నది. కిలో వెండి ధర రూ.1,01,000కి చేరుకున్నది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెటైన కోమెక్స్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,701.20 డాలర్లకు చేరుకోగా, వెండి 32.86 డాలర్ల వద్ద ఉన్నది. ద్రవ్యోల్బణం కట్టడి చేయడానికి ఇప్పటి వరకు వడ్డీరేట్లను పెంచుకుంటూ పోయిన పలు సెంట్రల్ బ్యాంక్‌లు ప్రస్తుతం వడ్డీరేట్లలో కోతలు పెడుతుండటం, దీనికి తోడు పశ్చిమాసియా దేశాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం కూడా పసిడికి డిమాండ్ నెలకొన్నదని బులియన్ వర్తకులు వెల్లడించాయి. రూపాయితో పోలిస్తే డాలర్ విలువ క్రమంగా పడిపోతుండటం కూడా మరో కారణమన్నారు.

# కేంద్రం అప్పుల వేట
# సెక్యూరిటీల జారీతో సమీకరణ




అప్పుల సమీకరణపై మోడీ సర్కార్ దృష్టి పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి మార్చి కాలం ద్వితీయార్థం (హెచ్2)లో రూ.6.31 లక్షల కోట్ల రుణాలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సెక్యూరిటీలను జారీ చేయడం ద్వారా అప్పులను పొందాలని నిర్దేశించుకుంది. దీంతో రెవెన్యూ లోటును పూడ్చుకోనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. "2024-25 బడ్జెట్‌లో రూ.14.01 లక్షల కోట్ల అప్పులను తీసుకోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో 47.2 శాతానికి సమానమయ్యే రూ.6.61 లక్షల కోట్లను ద్వితీయార్థంలో మార్కెట్ల నుంచి పొందాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం డేటెడ్ సెక్యూరిటీలను జారీ చేయడంతో పాటుగా సావరిన్ గ్రీన్ బాండ్లను జారీ చేయడం ద్వారా రూ.20,000 కోట్ల అప్పులను తీసుకోవాలని నిర్ణయించాం." అని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ అప్పులను 21 వారాల్లో వేలం ద్వారా పొందనున్నట్లు తెలిపింది. ఇందుకోసం 3,5,7,10,15,30,40,50 సంవత్సరాల కాలపరిమితి కలిగిన సెక్యూరిటీలను జారీ చేయనుంది. రూ.14.13 లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించారు. ఇంతక్రితం ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.15.43 లక్షల కోట్ల అప్పులను సమీకరించారు.

# పండుగలకు ముందే కార్మికులకు గుడ్ న్యూస్..



పండుగలకు ముందే దేశంలోని కార్మికులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ క్రమంలో స్కిల్డ్, హాఫ్ స్కిల్డ్, అన్ స్కిల్డ్ వంటి పలు వర్గాల కార్మికులకు ప్రభుత్వం కనీస వేతన రేటును పెంచింది. దీంతో కోట్లాది మంది కార్మికులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వం కనీస వేతనాల రేటు పెంచుతున్నట్లు ప్రకటించినందున నైపుణ్యం, నైపుణ్యం లేని వర్గాల కార్మికుల ఆదాయాలు పెరుగుతాయి. వేరియబుల్ డియర్‌నెస్ అలవెన్స్‌ని సవరించిన తర్వాత దేశంలోని కార్మికుల కనీస వేతనాలు పెంచినట్లు కార్మిక మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం కనీస వేతనాన్ని రోజుకు రూ.1,035కు పెంచింది. కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం ఈ సవరణ తర్వాత నిర్మాణ, శుభ్రపరచడం, వస్తువులను లోడింగ్, అన్‌లోడ్ చేయడం వంటి నైపుణ్యం లేని కేటగిరీ పనిలో నిమగ్నమైన కార్మికులకు ఏ కేటగిరీలో కనీస వేతనం రోజుకు రూ. 783 (నెలకు రూ. 20,358). అదేవిధంగా సగం నైపుణ్యం కలిగిన కార్మికులకు కనీస వేతనం రేటు రోజుకు రూ. 868 (నెలకు రూ. 22,568). ఇక నైపుణ్యం, క్లర్క్, నిరాయుధ వాచ్‌మెన్ లేదా గార్డులకు ఈ రేటు రోజుకు రూ. 954 (నెలకు రూ. 24,804). ఇది కాకుండా అధునాతన నైపుణ్యం కలిగిన కార్మికులు, ఆయుధాలతో వాచ్‌మెన్ లేదా గార్డ్‌లుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం రేటు రోజుకు రూ.1,035 (నెలకు రూ. 26,910)కు పెంపుదల చేశారు. పండుగల ప్రారంభానికి ముందు అంటే అక్టోబర్ 1, 2024 నుంచి కనీస వేతనాల కొత్త రేట్లు వర్తిస్తాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కార్మికుల పెరుగుతున్న జీవన వ్యయాన్ని అధిగమించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కనీస వేతనాలు చివరిసారిగా ఏప్రిల్ 2024లో సవరించబడ్డాయి. నైపుణ్యం కలిగిన స్థాయి కాకుండా, కనీస వేతన రేట్లు కూడా భౌగోళిక స్థాన వర్గాలుగా విభజించబడ్డాయి. వీటిని కేటగిరీలు ఏ, బీ, సీ ప్రాంతాల ఆధారంగా విభజించారు. దీంతో కార్మికల జీతాలు ఇకపై పెరగనున్నాయి.

# ఇండిగో సీఓఓగా ఇసిడ్రో పార్కెరస్..

### నవంబర్ నుంచి బాధ్యతల స్వీకరణ.. !

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కొత్తగా ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) ఇసిడ్రో పార్కెరస్‌ను నియమించింది. ఈ ఏడాది చివరిలో రిటైర్ కానున్న వూల్ఫ్ గాంగ్ ప్రోక్ స్కార్ స్థానంలో ఇసిడ్రో పార్కెరస్‌ను నియమించినట్లు గురువారం తెలిపింది. రెగ్యులేటరీ అనుమతుల తర్వాత ఇసిడ్రో పార్కెరస్ నియామకం నవంబర్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. ఇసిడ్రో పార్కెరస్‌కు పౌర విమానయాన రంగంలో ఆపరేషన్స్, కమర్షియల్, వ్యూహం, ఆర్థికాంశాల్లో 25 ఏండ్ల అనుభవం ఉంది. గత ఏప్రిల్ లో ఇండిగోలో చేరారు. అప్పటి నుంచి ఇండిగో చీఫ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్‌గా పని చేస్తున్నారు. ఇండిగోలో చేరడానికి ముందు ఇసిడ్రో పార్కెరస్.. యూరోపియన్ విమానయాన సంస్థ వోలోటీ సీఓఓగా పని చేశారు.
అంతకు ముందు మెకెన్సీ, ఉరాలిటా సంస్థల్లో పని చేశారని ఇండిగో తెలిపింది. ప్రస్తుతం ఇండిగో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ప్రోక్ స్కావేర్ ఏడేండ్లుగా సేవలందిస్తున్నారు. 2018లో ఇండిగోలో చేరడానికి ముందు ప్రస్తుతం నేలకు పరిమితమైన గోఫస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కం మేనేజింగ్ డైరెక్టర్‌గా 2017 డిసెంబర్ లో వైదొలిగారు. భారత్ పౌర విమానయాన రంగంలో ప్రోక్ స్కావేర్ 15 ఏండ్ల అనుబంధం కలిగి ఉన్నారు. ఇండిగో సుస్థిర వృద్ధిలో ప్రోక్ స్కావేర్ కీలక పాత్ర పోషించారని సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు.



# ఐటీ సవరణ నిబంధనలు రాజ్యాంగ వ్యతిరేకం



ముంబయి: సామాజిక మాధ్యమ వేదికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చే నకిలీ, తప్పుడు సమాచారాన్ని గుర్తించి, అడ్డుకునేందుకు గాను సమాచార సాంకేతిక నిబంధనల(ఐటీ రూల్స్)కు కేంద్ర సర్కారు చేసిన సవరణలు రాజ్యాంగ విరుద్ధమని బాంబే హైకోర్టు గురువారం ప్రకటించింది. పౌరుల సమానత్వ హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛలకు విఘాతం కలిగిస్తాయంటూ ఆ నిబంధనలను కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ ఎ.ఎస్.గడ్కరీ, జస్టిస్ నీలా గోఖలే ధర్మాసనం తీర్పును లాంఛనంగా వెలువరించింది. ఐటీ సవరణ నిబంధనలను సవాల్ చేస్తూ కమెడియన్ కునాల్ కమ్రా, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తదితరులు దాఖలు చేసిన పిటిషన్లను అనుమతించింది. ఈ నెల 20న ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ ఎ.ఎస్.చంద్రశేఖర్ ఈ పిటిషన్లపై తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఐటీ సవరణ నిబంధనలు అస్పష్టంగా ఉన్నాయని, నకిలీ, తప్పుడు సమాచారం అనే పదాలకు సరైన నిర్వచనం ఇవ్వలేదన్నారు. ఈ వ్యాజ్యంలో ఆయన 'టై-బ్రేకర్' జడ్జీగా వ్యవహరించారు. అంతకు ముందు ద్విసభ్య ధర్మాసనం ఈ వ్యాజ్యంపై భిన్నమైన తీర్పును ఇవ్వడంతో మూడో న్యాయమూర్తి అభిప్రాయం కీలకంగా మారింది. మెజారిటీ జడ్జీల అభిప్రాయం ఆధారంగా గురువారం జస్టిస్ ఎ.ఎస్.గడ్కరీ, జస్టిస్ నీలా గోఖలే ధర్మాసనం లాంఛనంగా తీర్పు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ ఐటీ సవరణ నిబంధనలను వ్యతిరేకించింది. దీంతో నకిలీ, తప్పుడు సమాచారాన్ని గుర్తించి, నివారించేందుకు ఏర్పాటు చేయదలచిన ఫ్యాక్ట్ చెక్ యూనిట్ (ఎఫ్‌సీయూ)కు అడ్డుకట్టపడినట్లైంది.

# మరొక హిజ్బుల్లా కమాండర్‌ను చంపిన ఇజ్రాయెల్



లెబనాన్‌లో కాల్పులు విరమణ చేపట్టాలని అమెరికా పిలుపునిచ్చినప్పటికి వాటిని పట్టించుకోకుండా ఇజ్రాయెల్ లెబనాన్‌లోని ప్రధాన పట్టణాలపై దాడులు చేస్తూనే ఉంది. ఇప్పటికే ప్రధాన కమాండర్లను హతమార్చిన దళాలు, తాజాగా మరొక హిజ్బుల్లా కమాండర్‌ను చంపాయి. హిజ్బుల్లా డ్రోన్ విభాగం కమాండర్ అయిన ముహమ్మద్ హుస్సేన్ స్రోర్‌ను ఇజ్రాయెల్ మిలిటరీ చంపింది. బీరుట్‌లోని ఒక అపార్ట్‌మెంట్ భవనంపై వైమానిక దాడి చేయగా, దానిలో ఉన్న ముహమ్మద్ హుస్సేన్ మరణించాడు. నివేదికల ప్రకారం, 1973లో జన్మించిన ఆయన, దేశంలోని హౌతీ తిరుగుబాటుదారులకు శిక్షణ ఇవ్వడానికి యెమెన్‌కు హిజ్బుల్లా పంపిన అనేక మంది అగ్ర సలహాదారులలో ఒకరు. అయితే కమాండర్ మృతి వార్తలపై హిజ్బుల్లా గ్రూప్ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గురువారం అమెరికా, ఫ్రాన్స్, ఇతర మిత్రదేశాల 21 రోజుల సంధి ప్రతిపాదనను తిరస్కరించిన తరువాత ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్, ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జపాన్, కీలకమైన గల్ఫ్ అరబ్ దేశాలు లెబనాన్‌లో పరిస్థితి తట్టుకోలేని విధంగా ఉంది. ఈ యుద్ధాన్ని ముగించాలని ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. అయినప్పటికి కూడా ఇజ్రాయెల్ వాటన్నింటిని పట్టించుకోకుండా లెబనాన్‌పై విరుచుకుపడుతూనే ఉంది. లెబనాన్ చుట్టుపక్కల ఉన్న హిజ్బుల్లా బలగాలపై ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఈ వారంలో 700 మందికి పైగా మరణించారు. సుమారు 1,18,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

## బంగ్లాదేశ్‌లో దుర్గాపూజను జరుపుకోవద్దని రాడికల్ ఇస్లామిక్ గ్రూపుల హెచ్చరిక

బంగ్లాదేశ్‌లోని రాడికల్ ఇస్లామిక్ గ్రూపుల అరాచకాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. దుర్గాపూజ సమీపిస్తున్న కొద్దీ బంగ్లాదేశ్‌లోని హిందూ మైనారిటీలను బహిరంగంగా పండుగ జరుపుకోవద్దని, విగ్రహాలకు పూజలు చేయవద్దని హెచ్చరిస్తున్నారు. హిందువులు దుర్గాపూజ వేడుకల కోసం ప్లేగ్రౌండ్‌ను ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఇన్సాఫ్ కీమ్‌కారీ ఛత్ర-జంటా అనే రాడికల్ ఇస్లామిక్ గ్రూప్ ఢాకాలోని సెక్టార్ 13లో నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఈ ప్రాంతంలో చాలా ఏళ్లుగా హిందువులు దుర్గ పూజను నిర్వహిస్తుండగా, ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా కొత్తగా ఆంక్షలు విధించడంతో అక్కడి హిందువులు తాత్కాలిక ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తున్నారు. రోడ్లు మూసివేసి ఎక్కడా కూడా విగ్రహాలను పెట్టవద్దని, పూజలు చేయవద్దని, విగ్రహం నిమజ్జనం ద్వారా నీటి కాలుష్యం చేయడానికి వీలు లేదని రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకుని ఇస్లామిక్ గ్రూపులు నిరసన చేపట్టాయి. హిందువులు బంగ్లాదేశ్ జనాభాలో 2 శాతం ఉన్నప్పటికి దుర్గాపూజను జాతీయ సెలవుదినంగా మార్చడం రాడికల్ గ్రూపులకు సమస్యగా ఉంది. ఈ పండుగను నిర్వహించడానికి ముస్లిం మెజారిటీ అంగీకరించడం లేదు. వారు దుర్గాపూజకు మద్దతు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్‌లోని అనేక భూములను ఆక్రమించి నిర్మించిన దేవాలయాలను తొలగించాలనే పిలుపు కూడా వారి డిమాండ్‌లలో ఉందని, అలాగే హిందూ పౌరులు బంగ్లాదేశ్ పట్ల తమ విధేయతను, భారత వ్యతిరేకతను నిరూపించుకోవడానికి అన్ని దేవాలయాలలో భారతదేశ వ్యతిరేక బ్యానర్లు, నినాదాలు ఉండాలని డిమాండ్ చేస్తున్నట్లు ఒక నివేదిక పేర్కొంది. మరోవైపు అక్కడ దుర్గాపూజను జరుపుకోవడానికి రాడికల్ ఇస్లామిక్ గ్రూపులు 5 లక్షల రూపాయలను డిమాండ్ చేశారని హిందూ సంఘాలు పేర్కొంటున్నాయి.

# మహారాష్ట్రను ముంచెత్తిన భారీ వర్షాలు



ముంబయి : భారీ వర్షాలు మహారాష్ట్రను ముంచెత్తుతున్నాయి. బుధవారం కురిసిన భారీ వర్షాలు పలు నగరాలను అతలాకుతలం చేశాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో ఐదుగురు మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. ఇందులో ఒకరు ముంబయి నుంచి, ఒకరు రారుగఢ్ నుంచి, ముగ్గురు కళ్యాణ్ నుంచి ఉన్నారు. రాష్ట్రంలో వర్షాలు మరింతగా పడే అవకాశమున్నదని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) హెచ్చరించింది. అలాగే, ముంబయికి ఆరెంజ్ అలర్ట్‌ను, థానే, పాల్ఘర్, రారుగడ్ జిల్లాలకు రెడ్ అలర్ట్‌ను జారీ చేసింది. ముంబయిలో ఉరుములు, మెరుపులతో గంటలకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయనిని ఐఎండీ అంచనా వేసింది. గురువారం పూణేలో అత్యధికంగా 133 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందనీ, సెప్టెంబర్‌లో ఇదే అధిక వర్షపాతమని గుర్తించింది. ఇది పూణే చరిత్రలో మూడో అత్యధిక వర్షపాతమని తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముంబయి, థానే, పాల్ఘర్, పూణే, పింప్రి-చింఛ్వాడ్‌తో సహా పలు జిల్లాల్లో పాఠశాలలు, కాలేజీలు మూతపడ్డాయి. భారీ వర్షాల తర్వాత గురువారం ముంబయిలో వాహన రాకపోకలు, రైలు సర్వీసులు కొనసాగాయి. నగరంలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విమానాలు, లోకల్ ట్రైన్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు ముంబయిలోని అంధేరీ ఈస్ట్‌లో ఒక మహిళ ఓపెన్ డ్రెయినేజీలో మునిగి చనిపోయింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపటం కోసం బృహన్‌ముంబయి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భూషన్ గగ్రానీ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయటానికి ఆదేశించారు. మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని తెలిపారు. వచ్చేనెల 1 వరకు ముంబయిలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షాలకు ముంబయిలోని పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. పలు ప్రాంతాల్లో 100 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది.

# ఎన్నికల్లో వరుస ఎదురుదెబ్బలతో జర్మన్ గ్రీన్స్ నాయకత్వం రాజీనామా



ఉండబోదని జర్మన్ చాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ చెప్పారు. గ్రీన్స్ పార్టీ షుల్జ్ సంకీర్ణ కూటమిలో భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే.

బెర్లిన్: మొన్న యూరోపియన్ పార్లమెంటు, నిన్న రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో జర్మన్ గ్రీన్స్ పార్టీకి వరుస ఎదురు దెబ్బలు తగలడంతో ఈ పతనానికి నైతిక బాధ్యత వహిస్తూ ఆ పార్టీ నేతలు ఒమిద్ నౌరిపూర్, రికార్డా లాంగ్ నాయకత్వం నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం ప్రకటించారు. గత జూన్‌లో జరిగిన యూరోపియన్ పార్లమెంటు ఎన్నికల్లో గ్రీన్ పార్టీ ఓటమి పాలైంది. తాజాగా ఈ నెలలో జరిగిన జర్మనీ ఫెడరల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ పరిస్థితి మరింతగా దిగాజారింది. తూర్పు రాష్ట్రాలైన తురింజియన్, శాక్సనీ, బ్రాండెన్‌బర్గ్ ఎన్నికల్లో గతంతో పోల్చితే చాలా దారుణంగా దెబ్బతినిపోయింది. రాష్ట్రాల అసెంబ్లీలోకి ప్రవేశించాలంటే కనీసం 5 శాతానికిపైగా ఓట్లు రావాలి. దానిని కూడా సాధించలేక గ్రీన్స్ పార్టీ చతికిలబడింది. రెండు నెలల క్రితం జరిగిన యూరోపియన్ పార్లమెంటు ఎన్నికల్లోనూ గ్రీన్స్ పార్టీ ఓటింగ్ శాతం బాగా పడిపోయింది. గ్రీన్స్ పార్టీ నాయకత్వ రాజీనామా ప్రభావం తన సంకీర్ణ ప్రభుత్వంపై ఉండబోదని జర్మన్ చాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ చెప్పారు. గ్రీన్స్ పార్టీ షుల్జ్ సంకీర్ణ కూటమిలో భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే.

# ఇజ్రాయిల్ నేరాలకు జవాబుదారీతనం కావాలి



టెహరాన్ : పాలస్తీనా, లెబనాన్‌ల్లో ఇజ్రాయిల్ ఊచకోతలకు పాల్పడతున్నా అంతర్జాతీయ సమాజం మౌనంగా చూస్తూ కూర్చోవడం పట్ల ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెషికాన్ ఆందోళన వ్యక్తం చేశారు. యుఎన్ జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ఆయన మాట్లాడారు. పశ్చిమ దేశాల వైపు నుండి కార్యాచరణ లోపించినందున దానికి ప్రత్యామ్నాయంగా శాంతి స్థాపనకు, సమిష్టి సంక్షేమానికి ప్రాంతీయ చొరవ తీసుకోవాలని ప్రతిపాదించారు. హింసను తక్షణమే ఆపి, గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవడం అవశ్యమని అన్నారు. లెబనాన్‌లో ఇజ్రాయిల్ ఆటవిక చర్యలకు తక్షణమే ఫుల్‌స్టాప్ పెట్టేలా చూడాలన్నారు. ప్రాంతీయంగా చెలరేగిన ఈ ఘర్షణలు ఇతర ప్రాంతాలకు, మొత్తంగా ప్రపంచానికి వ్యాపించకముందే జాగ్రత్త పడాలని సూచించారు. అంతర్జాతీయ సమాజం చేతులు ముడుచుకుని కూర్చోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. 42వేల మందికి పైగా పాలస్తీనియన్ల హత్యకు జవాబుదారీతనం కావాలని డిమాండ్ చేశారు. పైగా ఇజ్రాయిల్ చర్యలను వ్యతిరేకించడాన్ని యూదు వ్యతిరేకిగా ముద్ర వేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ చట్టాలను, మానవ హక్కులను దారుణంగా ఇజ్రాయిల్ అతిక్రమిస్తోందన్నారు.

# భారత్ గొప్పతనాన్ని చెప్పిన రైల్వే మంత్రి

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ భారత్ గొప్పతనాన్ని తెలియజేస్తూ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హెలికాప్టర్ షాట్-చీనాబ్ బ్రిడ్జ్ అంటూ ఆయన పోస్టు చేసిన వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. కాశ్మీర్ లోయను ప్రపంచంతో కలుపుతున్న చీనాబ్ రైల్వే వంతెన యొక్క ఉత్కంఠభరితమైన దృశ్యాన్ని చూపించే వీడియోను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. చీనాబ్ రైలు వంతెనను భారతీయ రైల్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ వంపు వంతెన జమ్మూ కశ్మీర్‌లోని జమ్మూ డివిజన్ రియాసి జిల్లా బక్కల్, కౌరీ మధ్య ఉంది. సింగిల్ ట్రాక్ రైలు మార్గంగా దీనిని భారతీయ రైల్వే నిర్మించింది. ఈ వంతెన నదికి ఎగువన 1178 అడుగుల ఎత్తులో చీనాబ్ నదిపై ఉంది. ఇది ప్రపంచంలోనే ఎత్తైన రైలు వంతెనగా గుర్తింపు పొందింది. వంపు వంతెన నిర్మాణంలో భాగంగా 2017 నవంబర్:లో బేస్ సపోర్ట్ పూర్తైనట్లు భారతీయ రైల్వే ప్రకటించింది. 2021 ఏప్రియల్‌లో చీనాబ్ రైలు వంతెన ఆర్చ్ పనులు పూర్తికాగా.. 2022 ఆగస్టులో మొత్తం వంతెన నిర్మాణం పూర్తైంది. చీనాబ్ బ్రిడ్జ్ ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టులో భాగంగా ఉంది. ఈ ప్రాజెక్టును ఈ ఏడాది ఫిబ్రవరి 20న ప్రధాని నరేంద్రమోదీ అధికారికంగా ప్రారంభించారు. బనిహాల్-సంగల్డన్ సెక్షన్ల మధ్య మొత్తం 48.1 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ఈ ఏడాది జూన్ 20న భారతీయ రైల్వే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనపై ఎనిమిది కోచ్‌ల మెమూ రైలు ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించి.. కాశ్మీర్‌లోని రియాసి నుండి బారాముల్లా వరకు రైలు సేవల ప్రారంభానికి మార్గం సుగమం చేసింది. గంటలకు 40 కిలోమీటర్ల వేగంతో ఈ మార్గంలో రైలు ప్రయాణిస్తుంది. దీనికి సంబంధించిన హెలికాప్టర్ షాట్ వీడియోను రైల్వే శాఖ మంత్రి ఎక్స్‌లో పోస్టు చేయడంతో వైరల్ అవుతోంది.

# ఉగ్రవాదాన్ని పాతాళంలోకి తొక్కేవరకు విశ్రమించం



జస్రోటియా: జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రవాదులు ఆయుధాలు వీడి చర్చలకు రావాలని.. లేదంటే భద్రతా బలగాల చేతిలో వారికి చావు తప్పదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హెచ్చరించారు. జమ్మూకశ్మీర్‌లోని కఠువాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ఉగ్రవాదులతో చర్చలు జరపాలని అడుగుతున్నాయన్న అమిత్ షా.. చర్చలు కావాలనుకుంటే ఆయుధాలు వదిలేసి రండి.. లేదంటే భద్రతా బలగాలు వెంటాడతాయన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ఉగ్రవాదం కారణంగా ఎన్నో కష్టాలను అనుభవించి ఇప్పుడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న జమ్మూ కాశ్మీర్‌లో భాజపా అట్టడుగు స్థాయి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిందన్నారు. ఉగ్రవాదాన్ని పాతాళంలోకి తొక్కిపెట్టేవరకు విశ్రమించబోమని పునరుద్ఘాటించారు. "ఈశాన్య భారత్‌లో 10,000 మంది లొంగిపోయారు. జమ్మూకశ్మీర్‌లో మొదటి రెండు దశల పోలింగ్ (సెప్టెంబర్ 18, సెప్టెంబరు 25న) ముగియగా రికార్డు స్థాయిలో 55 శాతం ఓటింగ్ నమోదైంది. గతంలో మీరు (ఎన్‌సీ, పీడీపీని ఉద్దేశించి) కొన్ని వేల ఓట్లతో ఎన్నికయ్యే రోజులు ఇప్పుడు పోయాయి. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం మరింత బలపడింది. గత 40 ఏళ్లుగా ఎన్‌సీ, కాంగ్రెస్ ఉగ్రవాదానికి రక్షణ కల్పిస్తున్నాయి. ఉగ్రవాదాన్ని మేం అంతం చేశాం. దేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు ముందుకు సాగేలా కశ్మీర్‌కు కొత్త అభివృద్ధి మార్గాలను తెరిచాం" అన్నారు

## జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరి, రియాసి జిల్లాల్లో ఎన్ఐఏ సోదాలు

జమ్మూకాశ్మీర్ : జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) శుక్రవారం జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరి, రియాసి జిల్లాల్లోని ఏడు ప్రదేశాల్లో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది జూన్ 9వ తేదీన రియాసి జిల్లాలో పౌని ప్రాంతంలోని టెర్యాత్ గ్రామ సమీపంలో శివఖోరి దేవాలయం నుండి కత్రాకు వెళుతున్న బస్సుపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో బస్సు లోయలో పడింది. ఈ ఘటనలో తొమ్మిది మంది చనిపోయారు. 41 మంది గాయాలపాలయ్యారు. చనిపోయిన వారిలో రాజస్థాన్‌కు చెందిన రెండేళ్ల చిన్నారి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన 14 ఏళ్ల కుర్రాడు ఉన్నారు. ఇక ఈ ఘటనపై జూన్ 17వ తేదీన హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ఈ కేసును ఎన్ఐకి అప్పగించింది. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం ఎన్ఐఏ సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, రాజౌరి చెందిన హకామ్ ఖాన్ అనే వ్యక్తి బస్సుపై దాడి చేసేముందు ఉగ్రవాదులకు ఆహారం, ఆశ్రయం, వారికి అవసరమైన వస్తువులను అందించారు. దీంతో ఆ వ్యక్తిని అరెస్టు చేశారు.

# స్వలింగ సంపర్కుల వివాహానికి థాయిలాండ్‌లో చట్టం




బ్యాంకాక్ : స్వలింగ సంపర్కులు వివాహం చేసుకోవడానికి అనుమతిస్తూ థాయిలాండ్ ఒక చట్టం తీసుకువచ్చింది. 120 రోజుల్లో ఇది అమల్లోకి రానుంది. అంటే వచ్చే ఏడాది జనవరిలో ఎల్‌జిబిటి దంపతులు తమ వివాహాన్ని నమోదు చేసుకోగలుగుతారు. ఆసియాలో ఈ వివాహాలను ఆమోదించిన మూడో దేశంగా థాయిలాండ్ నిలిచింది. ఇప్పటివరకు తైవాన్, నేపాల్‌లు ఆమోదించాయి. స్త్రీ, పురుషుడు లేదా గే ఎవరైనా సరే వివాహ భాగస్వామికి పూర్తి స్థాయిలో చట్టపరమైన, ఆర్థిక, వైద్య హక్కులను ఈ చట్టం కల్పిస్తోంది. వరుసగా ఏప్రిల్, జూన్ మాసాల్లో ప్రతినిధుల సభ, సెనెట్‌ల్లో ఈ బిల్లు ఆమోదం పొందింది. లవ్ విన్స్ అనే హ్యాష్ ట్యాగ్‌తో ప్రతి ఒక్కరి ప్రేమకు అభినందనలు అంటూ ప్రధాని పెటాంగ్టర్న్ షినవత్రా ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అందరినీ కలుపుకుని పోతుంది, అన్ని వివాహాలకు ఆమోదం వుంటుందనే పేరు వున్నప్పటికీ వివాహ సమానత్వపు చట్టాన్ని ఆమోదించడానికి దశాబ్దాలుగా పోరాటం చేయాల్సి వచ్చింది. థాయి సమాజంలో మెజారిటీ ప్రజలు సంప్రదాయ విలువలకు ప్రాధాన్యతనిచ్చే వారు కావడం, ఎల్‌జిబిటి సభ్యులు తాము రోజువారీ జీవితంలో వివక్షకు గురవుతున్నామని వాపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. సివిల్, కమర్షియల్ కోడ్‌ను సవరిస్తూ చట్టాన్ని తీసుకువచ్చారు. స్త్రీ, పురుషుడు అన పదాల స్థానే వ్యక్తి అని పొందుపరిచారు.



# విడుదల వలయంలో విజయ్ 12

ది ఫ్యామిలీ స్టార్ తీవ్రంగా నిరాశ పరిచినప్పటికీ చేతిలో మూడు ప్యాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ నెక్స్ట్ విడుదల దర్శకుడు గౌతమ్ తిన్ననూరిదన్న సంగతి తెలిసిందే.శ్రీలంకలో కీలక షెడ్యూల్ పూర్తి చేయడంతో పాటు అధిక భాగం షూటింగ్ ని ఒక కొలిక్కి తెచ్చేసారు. అధికారికంగా విడుదల తేదీని వచ్చే సంవత్సరం మార్చి 28గా చాలా ముందుగానే ప్రకటించారు. వేరొకరు డేట్ ని లాక్ చేసుకోకుండా ముందు జాగ్రత్త పడ్డారు. అయినా లాభం లేకుండా పోయింది. అదే తేదీకి పవన్ కళ్యాణ్ ఓజి వస్తుందనుకుంటే ఇప్పుడు దాని స్థానంలో హరిహర వీరమల్లు దిగుతున్నాడు.సో పవన్ తో క్లాష్ అయ్యేందుకు విడి 12 నిర్మాత నాగవంశీ ఎట్టి పరిస్థితుల్లో సిద్ధపడరు. ఈ మాట పలు సందర్భాల్లో చెప్పారు కూడా. లక్కీ భాస్కర్ డేట్ కనక ఓజి కోరుకుంటే తప్పుకుంటామని ఓపెన్ గా ఇంటర్వ్యూలోనే అన్నారు. అలాంటప్పుడు హరిహర వీరమల్లు వస్తున్నప్పుడు విడి 12 బరిలో ఉండటం సేఫ్ కాదు. సరే పోనీ ఏప్రిల్ కు షిఫ్ట్ అవుదామంటే 10న ప్రభాస్ ది రాజా సాబ్ కర్చీఫ్ వేసుకుని ఉంది. చాలా టైం ఉంది కనక వాయిదా పడే అవకాశాలు ఎంత మాత్రం లేనట్టే. ఆపై ఎనిమిది రోజులకే తేజ సజ్జ మిరాయ్. రెండు సినిమాలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీనే అయినప్పటికీ మార్పు ఉండకపోవచ్చు. మళ్ళీ మే లేదా జూన్ కు వెళ్లడం తప్ప వేరే ఆప్షన్ ఉండదు. దానికి టీమ్ సిద్ధంగా ఉందా లేదానేది చూడాలి. హిందీ జెర్సీ డిజాస్టర్ తర్వాత గౌతమ్ తిన్ననూరి బాగా గ్యాప్ తీసుకుని చేస్తున్న సినిమా ఇది. కొత్త వాళ్ళతో మేజిక్ అనే మరో చిన్న మూవీ చేశాడు కానీ దాని తాలూకు అప్డేట్స్ సితార సంస్థ ఇవ్వడం లేదు




# న్యాయ ప్రపంచంలోకి అదా శర్మ


'ది కేరళ స్టోరీ', 'బస్తర్' లాంటి భిన్నమైన కథలతో ప్రయాణం చేస్తుంది కథానాయిక అదా శర్మ. ఇప్పుడామె తన రాబోయే ప్రాజెక్టు కోసం లాయర్ అవతారమెత్తింది.ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న వెబ్‌సిరీస్ 'రీతా సన్యాల్'. తాజాగా ఈ సిరీస్‌ను అధికారికంగా ప్రకటిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఓ వీడియోను పంచుకుంది అదా. "న్యాయ ప్రపంచంలో హల్‌చల్ చేయడానికి వస్తోంది రీతా సన్యాల్" అనే వ్యాఖ్యను జోడించింది.ఇందులో ఆమె న్యాయవాది పాత్రలో కనిపించనుంది. అభిరూప్ ఘోష్ దీన్ని రూపొందిస్తున్నారు. ఈ సందర్భంగా అదా మాట్లాడుతూ.. "లాయర్, డిటెక్టివ్‌గా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్న ఓ అమ్మాయి ఎదుర్కొనే సవాళ్ల ఆధారంగా ఈ సిరీస్ రూపొందుతుంది. నేను ఎప్పటినుంచో రీతా సన్యాల్ లాంటి పాత్రను పోషించాలనుకుంటున్నాను. నటిగా నన్ను నేను నిరూపించుకోవాలంటే.. భిన్నమైన ప్రాజెక్టులు చేయాలి. ఇందులో 10విభిన్న పాత్రల్లో కనిపిస్తాను. యాక్షన్, కామెడీ, థ్రిల్, క్రైమ్ ఇలా అన్నీ అంశాలు ఇందులో ఉన్నాయి. రీటా సన్యాల్ కామిక్ పుస్తకం చదివినట్లు.. ఉత్కంఠభరితంగా సాగుతూనే నవ్వులు పంచుతుంద"ని చెప్పుకొచ్చింది. ఇందులో రాహుల్‌దేవ్, అంకుర్ రాథీ, మాణిక్ పాప్నేజా తదితరులు నటిస్తున్నారు. రాజేశ్వర్ నాయర్ నిర్మిస్తున్న ఈ సిరీస్ వచ్చే నెల 14న విడుదల కానుంది.

# ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్..



రజనీకాంత్ టైటిల్ పాత్ర పోషించిన చిత్రం 'వేట్టయన్– ద హంటర్'. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించారు. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించిన ప్రివ్యూ పేరుతో చిత్ర యూనిట్ ఓ వీడియోను విడుదల చేసింది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని టాప్ మోస్ట్ సీనియర్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌ల ఫొటోలు చూపిస్తూ.. ఈ ఆఫీసర్స్ ఎవరో మీకు తెలుసా! అని సత్యదేవ్ (అమితాబ్ బచ్చన్) అడుగుతారు. వీళ్లు పేరు మోసిన ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ అని ట్రైనింగ్‌లోని ఓ ఆఫీసర్ సమాధానం చెబుతారు. వేట్టయన్ (రజనీకాంత్) తన డ్యూటీలో ఎంత పవర్‌ఫుల్‌గా వ్యవహరించారు. ఎన్‌కౌంటర్స్ ఎలా చేశారనే సన్నివేశాలను చూపిస్తూ వచ్చారు. రౌడీయిజం పేరు చెప్పి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్న వారిని వేట్టయన్ వేటాడుతుంటాడని ప్రివ్యూ సన్నివేశాల్లో చూపిస్తూ వచ్చారు. ఇక ఫహాద్ ఫాజిల్, దుసారా విజయన్, ప్రతినాయకుడిగా నటించిన రానా దగ్గుబాటి, అభిరామి, మంజు వారియర్ పాత్రలను పరిచయం చేశారు. అసలు వీళ్ల పాత్రలకు, వేట్టయన్‌కు ఉన్న సంబంధం ఏంటి? ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా ఎంతో గొప్ప పేరు సంపాదించుకున్న వేట్టయన్ జీవితంలో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారనే విషయాలు తెలుసుకోవాలంటే 'వేట్టయన్– ద హంటర్' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజనీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో రాబోతున్న సినిమా ఇది.

# సలార్‌ను దాటిన దేవర..



ఈ ఏడాది తెలుగులో భారీ చిత్రాల సందడి ఆశించిన స్థాయిలో లేకపోయింది. సంక్రాంతికి 'గుంటూరు కారం' నిరాశపరచగా.. ఆ తర్వాత రిలీజైన ఏకైక పెద్ద చిత్రం 'కల్కి'నే. ఆ సినిమా ఘనవిజయం సాధించింది. 'కల్కి' వచ్చిన రెండు నెలలకు ఇప్పుడు 'దేవర' సందడికి రంగం సిద్ధమైంది. ట్రైలర్‌కు మిక్స్డ్ టాక్ రావడంతో సినిమా హైప్ మీద కాస్త సందేహాలు వ్యక్తమయ్యాయి కానీ.. రిలీజ్ ముంగిట ఆ అనుమానాలను పటాపంచలు చేస్తూ అడ్వాన్స్ బుకింగ్స్‌లో దూసుకెళ్తోందీ చిత్రం. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక కర్ణాటక, యుఎస్‌లో అదిరిపోయే ప్రి సేల్స్‌తో దూసుకెళ్తోందీ చిత్రం.ఇక తెలుగు రాష్ట్రాల వసూళ్లకు ఆయువుపట్టు అనదగ్గ హైదరాబాద్‌లో 'దేవర' దూకుడు మామూలుగా లేదు. ఈ శుక్రవారం 95 శాతం థియేటర్లలో 'దేవర'నే ప్రదర్శించబోతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. మల్టీప్లెక్సులు కూడా మెజారిటీ షోలను ఈ చిత్రానికే కేటాయించాయి. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా గట్టిగానే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ప్రి సేల్స్ ద్వారా అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో 'దేవర' రెండో స్థానానికి ఎగబాకింది. ఈ చిత్రం విడుదలకు రెండు రోజుల ముందే రూ.13 కోట్ల మేర గ్రాస్ రాబట్టింది. రూ.12.49 కోట్లతో రెండో స్థానంలో ఉన్న 'సలార్' సినిమాను అధిగమించింది. ఈ లిస్టులో 'కల్కి 2898 ఏడీ' అగ్రస్థానంలో ఉంది. ఆ సినిమా హైదరాబాద్‌లో ప్రి సేల్స్‌తో రూ.18.9 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేయడం విశేషం. 'దేవర' రిలీజ్ లోపు ఈ మార్కును అందుకోవడం కష్టమే కావచ్చు. కానీ 'సలార్'తో పాటు 'ఆర్ఆర్ఆర్', 'గుంటూరు కారం' లాంటి సినిమాలను దాటేయడం చిన్న విషయం కాదు. 'దేవర' ట్రైలర్‌కు మిక్స్‌డ్ టాక్ వచ్చాక ఈ స్థాయిలో హైప్ ఉండడం అంటే గొప్ప విషయమే.




# ప్రియా భవానీ శంకర్ డెమోంటే కాలనీ 2 డిజిటల్ స్ట్రీమింగ్ టైం వచ్చేసింది

ఇటీవలే కోలీవుడ్ నుంచి విడుదలైన హారర్ జోనర్ ప్రాజెక్ట్ 'డెమోంటే కాలనీ 2ః ఆర్ అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వం వహించాడు. ఈ మూవీలో ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. అరుల్ నిధి కీలక పాత్ర పోషించాడు. థియేటర్లలో మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకున్న ఈ చిత్రం ఫైనల్‌గా ఓటీటీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అయింద. డెమోంటే కాలనీ 2 పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం జీ 5లో సెప్టెంబర్ 27న ప్రీమియర్ కానుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 27 నుంచి జీ 5లో తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలియజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసిన వీడియో నెట్టి వైరల్ అవుతోంది. ఇంకేంటి ఈ చిత్రంపై మరి మీరూ ఓ లుక్కేయండి. 2015లో చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద గ్రాండ్ సక్సెస్ అందుకుంది. . మళ్లీ 8 ఏండ్ల తర్వాత వచ్చిన సీక్వెల్ ప్రాజెక్టులో అరుణ్‌పాండియన్, ముత్తుకుమార్, మీనాక్షి గోవిందరాజన్, అర్చన రవిచంద్రన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



# మీరు డిప్రెషన్‌లో ఉన్నారా?

నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా యువత మానసిక ఒత్తిడితో చిత్తవుతున్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక విషయం గురించి ఆందోళన చెందుతున్నారు. దీంతో వారికి తెలియకుండానే ఒత్తిడి వారిని ముంచెత్తుతుంది. సగానికి పైగా వ్యాధులకు ఇదే ప్రధాన కారణం. ఏ వ్యాధి అయినా ఒత్తిడితోనే మొదలవుతుందని నిపుణులు చెబుతున్నారు. అటువంటి తీవ్రమైన వ్యాధిలో మధుమేహం కూడా ఒకటి. మన దేశంలో చాలా మంది ఇప్పటికే డయాబెటిస్‌తో పోరాడుతున్నారు. ఒత్తిడికి, మధుమేహానికి మధ్య సంబంధం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడికి గురైనప్పుడు, శరీరం కార్టిసాల్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. దీనిని ఒత్తిడి హార్మోన్ అని కూడా పిలుస్తారు. ఈ హార్మోన్ స్రావం కారణంగా, శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరుగుతుంది. దీంతో మధుమేహం ప్రమాదం పెరుగుతుంది. ఒత్తిడికి గురైనప్పుడల్లా, కార్టిసాల్, కాటెకోలమైన్‌లు, థైరాయిడ్‌తో సహా శరీరంలోని అన్ని ఒత్తిడి హార్మోన్ల స్థాయిలు మారడం ప్రారంభిస్తాయి. ఈ హార్మోన్ల అసమతుల్యత అనేక వ్యాధులకు దారితీస్తుంది. ఇది మధుమేహానికి కూడా వర్తిస్తుంది. కొత్త వ్యాధులకు ఒత్తిడి ప్రధాన కారణం మాత్రమే కాదు, ఇది శరీరంలో పాత వ్యాధులను కూడా ప్రేరేపిస్తుంది. ఆ వ్యాధులను నయం చేయడం చాలా కష్టం. ఒత్తిడి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి మీరు ఆరోగ్యంగా ఉండటానికి ఒత్తిడిని సక్రమంగా నిర్వహించడం చాలా అవసరం.

# పచ్చి కొబ్బరితో ఆరోగ్యం!



కొబ్బరిని ప్రతిరోజూ చట్నీ, సాంబార్ వంటి వివిధ ఆహారాలలో ఉపయోగించడమే కాకుండా, పచ్చిగా తినడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కొబ్బరిలో విటమిన్ ఇ, విటమిన్ బి, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి.

ఇది ఆరోగ్యానికే కాదు సౌందర్య పోషణలోనూ బలేగా పని చేస్తుంది. కొబ్బరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. అపానవాయువు, మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. కొబ్బరిలోని విటమిన్లు, మినరల్స్ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. చర్మంపై ముడతలు, ముఖంపై మచ్చలు పోగొట్టి సూర్యకిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, వివిధ విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పచ్చి కొబ్బరిని తినడం వల్ల ఆరోగ్యకరంగా బరువు తగ్గవచ్చు. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. తద్వారా అధిక కేలరీల తీసుకోవడం నిరోధించి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పచ్చి కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. శరీరం అంటువ్యాధులు, వైరస్లు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది.

పచ్చి కొబ్బరిలో కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అందువల్ల దీని రెగ్యులర్ వినియోగం బోలు ఎముకల వ్యాధితో సహా ఎముక సంబంధిత రుగ్మతలను నివారిస్తుంది.

# ప్రతిరోజు ఒక అరటిపండు తింటే చాలు

అరటిపండు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికి తెలిసిందే. అరటిపండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ పండుని చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరు ఇష్టపడి తింటూ ఉంటారు. కాగా మనకు ఈ అరటిపండ్లు మనకు ఏడాది పొడవునా లభిస్తూ ఉంటాయి. కొందరికి అరటి పండ్లు అంటే చాలా ఇష్టం. అందుకే ప్రతిరోజు వీటిని తింటూ ఉంటారు. అరటిపండ్లలో ఫైబర్, పొటాషియం, ఫోలేట్ మరియు విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలను కూడా పొందవచ్చని చెబుతున్నారు.



ఈ అరటి పండ్లు మన ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. వీటిలో మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇలాంటి పండల్లో అరటి పండు ఒకటి. అరటి కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ పండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది గుండెను చాలా చాలా అవసరం. ఎందుకంటే ఈ పొటాషియం అధిక రక్తపోటును తగ్గించి గుండెను సేఫ్ గా ఉంచుతుంది. ఒక మీడియం సైజ్ అరటిపండు మన రోజువారీ పొటాషియం అవసరంలో 10 శాతం అందిస్తుందట. ప్రతిరోజు అరటి పండ్లు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి అన్న విషయానికి వస్తే.. అరటి పండ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. పచ్చిగా ఉండే అరటి పండ్లలో 30 గ్రాములు ఉంటే, పండిన అరటిలో అయితే ఈ విలువ 60గా ఉంటుంది. దీన్ని తిన్నంత మాత్రాన రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా పెరిగిపోవు. మధుమేహులు అరటి పండ్లను ఎలాంటి భయాలు లేకుండా తినవచ్చు. అయితే బాగా పండిన అరటిపండ్లను ఎక్కువగా తినకూడదని చెబుతున్నారు. అలాగే అరటిపండ్లలో డోపామైన్, కాటెచిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది మీ మానసిక స్థితిని మెరుగ్గా ఉంచడానికి సహాయపడతాయి. అంతేకాదు కాదు ఈ పండ్లలో కరిగే, కరగని ఫైబర్స్ పుష్కలంగా ఉంటాయి. కరిగే ఫైబర్స్ జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. అలాగే కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతాయట. అతిగా ఆకలి అయ్యే అవకాశాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు.

అందుకే బరువు తగ్గాలనుకునే వారు అరటిపండ్లు మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ లో చేర్చుకోవచ్చని చెబుతున్నారు. ఫైబర్ పుష్కలంగా ఉండే ఆహారాలు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అరటి పండులో కాల్షియం, ఐరన్, పొటాషియం, మాంగనీస్, నియాసిన్, మెగ్నీషియం, ఫోలేట్, రిబోఫ్లేవిన్, విటమిన్ బి 6 వంటి పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

# వేగంగా బరువు తగ్గాలా?

రోడ్డుపై వాకింగ్‌కు వెళ్తున్నప్పుడు పక్కనే ఉన్న స్ట్రీట్ హొటల్ నుంచి వాసన ముక్కు పుటాలను తాకగానే చాలా మంది కంట్రోల్ తప్పుతారు. వెంటనే అక్కడికి వెళ్లి ఓ ప్లేట్ ఆర్డర్ చేసి హాయిగా ఆరగిస్తారు. అంతే కష్టపడి కోల్పోయిన కేలరీలు ఒక్క నిమిషంలో తిరిగి వస్తాయి. ఇలా నిరంతరం చేస్తుంటే కొవ్వు తగ్గడం సాధ్యం కాదు. సాధారణంగా మధ్యాహ్నం పూట చాలా మంది కాస్త ఎక్కువగానే ఆహారం తీసుకుంటారు. ఇలా భారీ భోజనం చేసిన తర్వాత సాయంత్రం పూట కూడా అధిక క్యాలరీలు ఉండే ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి డౌంజర్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా సాయంత్రం తర్వాత ఎలాంటి ఆహారం తినకూడదో నిపుణుల మాటల్లో మీ కోసం.. సూర్యాస్తమయానికి ముందు, తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ శీతల పానీయాలు తీసుకోకూడదు. వీటికి వీలైనంత దూరంగా ఉండాలి. చక్కెర అధికంగా ఉండే సోడా పానీయాలు ఆరోగ్యానికి చాలా హానికరం. అవి బరువు పెరగడమే కాకుండా అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. శీతల పానీయాలతోపాటు ఆల్కహాల్‌కు కూడా దూరంగా ఉండాలి.చాలా ఫాస్ట్ ఫుడ్స్ లో చీజ్ ఉంటుంది. పిజ్జా, బర్గర్, పాస్తా వంటి ఆహారాలలో చీజ్ తప్పనిసరిగా ఉంటుంది. ఇందులో ఉప్పు, సోడియం ఎక్కువగా ఉంటాయి. అంతేకాకుండా ఇందులో సంతృప్త కొవ్వు కూడా అధికంగా ఉంటుంది. ఇటువంటి ఆహారాలు కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి.



సాసేజ్‌లు, బేకరీల నుంచి ఇన్‌స్టంట్ నూడుల్స్ వరకు–ఈ రకమైన ఆహారాలలో చక్కెర, ఉప్పు కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అవి బరువును పెంచుతాయి. అలాగే బహుళ వ్యాధుల ప్రమాదాన్ని సృష్టిస్తాయి. అలాంటి ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

# మలబద్ధకంతో ఇబ్బందిపడుతున్నారా.!

ప్రస్తుత రోజుల్లో చాలామంది మలబద్ధకం కడుపునొప్పి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే.. చిన్న వయసు వారు కూడా ఈ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ సమస్యకు ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఇకపోతే ఈ సమస్య నుంచి బయట పడటం కోసం ఈ సమస్యలను తగ్గించుకోవడం కోసం చాలామంది ఎన్నెన్నో చిట్కాలు పాటిస్తూ ఉంటారు. వైద్యుల సలహా తీసుకోవడంతో పాటు ఇంకొందరు హోమ్ రెమిడీలు కూడా ఫాలో అవుతూ ఉంటారు. అయితే ఈ సమస్యలు పదేపదే మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంటే కొన్ని రకాల చిట్కాలను తప్పనిసరిగా పాటించాలని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మనలో చాలామందికి రోజులో కనీసం ఒక్కసారి అయినా టీ తాగి అలవాటు ఉంటుంది. టీ తాగడం మంచిదే కానీ మీరు టీ తాగేటప్పుడు అందులోకాస్త అల్లం వేసుకుని తాగడం మంచిది. అల్లం టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అల్లంలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, డైజెస్టివ్ లక్షణాలు గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. ఇందుకోసం వేడి నీటిలో తాజా అల్లం ముక్కలు లేదా అల్లం పొడినివేడి మరిగించి అల్లం టీని తయారుచేసి తాగడం మంచిదని చెబుతున్నారు. అలాగే వేడినీటిలో సగం నిమ్మరసం కలిపి తాగడం వల్ల అది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందట. నిమ్మరసం జీర్ణ క్రియను ప్రేరేపిస్తుందట. అలాగే గట్ లోని పీహెచ్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది. అలాగే దీనిలో ఉండే విటమిన్ సి మిమ్మల్ని ఎన్నో రోగాల నుంచి కాపాడుతుందని చెబుతున్నారు. కాగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఉదయం నీరు, ఆపిల్ సైడర్ వెనిగర్ కూడా తాగవచ్చు. ఇందుకోసం ఒక గ్లాసు నీటిలో ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల ముడి ఆపిల్ సైడర్ వెనిగర్ ను వేసి కలిపి తాగాలి. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. అలాగే పీహెచ్ స్థాయిలను సమతుల్యం చేయడానికి, మంటను తగ్గించడానికి సహాయపడుతుందట. అలాగే పుదీనా టీ జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుందట. ఈ టీ జీర్ణశయాంతర ప్రేగు కండరాలను సడలిస్తుందని చెబుతున్నారు. అలాగే కడుపు ఉబ్బరం, వాయువు నుంచి ఉపశమనం పొందడానికి సహాయపడుతుందట.



# ఆపిల్ సైడర్ వెనిగర్‌తో జాగ్రత్త..

ఆపిల్ వెనిగర్ ను యాపిల్ సైడర్ వెనిగర్ గా పిలుస్తారు. యాపిల్‌లను పులియబెట్టిన తర్వాత ఈస్ట్, చక్కెర కలపడం ద్వారా తయారుచేస్తారు. పాశ్చాత్య దేశాలలో, ఇది సలాడ్ డ్రెస్సింగ్, ఊరగాయలు, మెరినేడ్ల కోసం వంటలో విస్తృతంగా ఉపయోగిస్తారు. ఇప్పుడు మన దేశంలో కూడా బాగా ఫేమస్ అయిపోయింది. అనేక అధ్యయనాలలో ఇది ఆరోగ్య కోణం నుంచి చాలా ఆరోగ్యకరమైనదిగా పరిగణిస్తారు. అంతేకాకుండా వినియోగిస్తుంటారు.కానీ యాపిల్ సైడర్ వెనిగర్ తాగడం ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.



ఆయుర్వేదం (భారతీయ సంప్రదాయ వైద్యం) పై చరక్ సంహితలో దాని నష్టాలను వివరించారు. అటువంటి పరిస్థితిలో మీరు ఆపిల్ వెనిగర్ తీసుకుంటే, మీ శరీరానికి ఏ మేరకు హాని కలుగుతుంది.. ఎలాంటి ప్రభావం ఉంటుంది అనే విషయాలను ఆయుర్వేద డాక్టర్ రేఖ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. యాపిల్ వెనిగర్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా రక్షించడంలో, ఊబకాయాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా పరిగణిస్తారు. యాపిల్ సౌడర్ వెనెగర్‌ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి వివరించినప్పటికీ.. దీని వినియోగం ప్రమాదకరమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదంలోని చరక్ సంహిత పుస్తకంలో దీని వినియోగం శరీరానికి ప్రమాదకరమని వివరించారు.

యాపిల్ వెనిగర్ గుండె, కాలేయం, ప్రేగులను దెబ్బతీస్తుందని పేర్కొంటున్నారు. జీర్ణక్రియ దుష్ప్రభావాలు, ఎముకలకు హాని, గొంతు మండటం, చర్మసమస్యలు, ఔషధ పరస్పర చర్యలు ఉంటాయని పేర్కొంటున్నారు.

# డయాబెటిస్‌కు పవర్‌ఫుల్ ఔషధం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలాముఖ్యం.. అందుకోసం జీవనశైలితోపాటు.. తినే ఆహారంలో మార్పులు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి మంచి ఆహారంలో మెంతులు, మెంతి కూర ఒకటి.. వాస్తవానికి మెంతి గింజల ప్రయోజనాల గురించి మీరు చాలాసార్లు వినడమో.. లేదా చదివో ఉంటారు.. కానీ మెంతి ఆకులను తీసుకోవడం కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుందని మీకు తెలుసా? తెలియకపోతే ఈ విషయాలను తెలుసుకోండి.. ఉత్తర భారతదేశంలో చాలా మంది ప్రజలు మెంతి పరాటాలను తినడానికి ఇష్టపడతారు.. అయితే ఇది హాని కలిగించని మంచి ఆహార పదార్థం..



అయితే.. రోజూ మెంతి కూర లేదా మెంతి ఆకులను తింటే శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. మెంతి ఆకులు తినడం వల్ల మధుమేహం ప్రమాదాన్ని తగ్గించువచ్చు. ఇందులో ఉండే యాంటీ డయాబెటిక్ గుణాల వల్ల డయాబెటిక్ పేషెంట్లకు సరైన ఆహారం.. మెంతికూరలో ఉండే యాంటీ డయాబెటిక్ గుణాలు అందరికీ తెలిసిందే. గత కొన్నేళ్లుగా మెంతి గింజల్లోని ఔషధ గుణాలపై అనేక పరిశోధనలు జరిగాయి. సౌదీ అరేబియాలోని ఓ యూనివర్సిటీలో నిర్వహించిన ఒక పరిశోధనలో మెంతి గింజల్లో యాంటీడయాబెటిక్, యాంటీకాన్సర్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫెర్టిలిటీ, యాంటీపరాసిటిక్ ల్యాక్టేషన్ స్టిమ్యులెంట్, హైపోకొలెస్టెరోలేమిక్ లక్షణాలు ఉన్నాయని తేలింది. మెంతులు ప్రోటీన్, ఫైబర్ కు గొప్ప మూలం, దాని బయోయాక్టివ్ సమ్మేళనాలు కారణంగా, దీనిని ఔషధంగా ఉపయోగించవచ్చు. పరిశోధనలో మెంతులు, మెంతికూర అనేక ఆరోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగపడతాయని.. పలు ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చని వివరించారు. రోజువారీ ఆహారంలో మెంతులు చేర్చడం మంచి ఆలోచన అంటూ పరిశోధనలో తెలిపారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794